

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 ఆదివారం 01 నవంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



విద్యార్థినిపై విద్యుత్ రంపంతో దాడి..

- బాధితురాలిని పరామర్శించిన పరిటాల సునీత
- రాప్తాడులో క్లాస్‌రూమ్‌లో విద్యార్థినిపై రంపంతో దాడి
- ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన పరిటాల సునీత
- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా

2

రాప్తాడు ఘటన.. బాధితురాలి తల్లికి చంద్రబాబు ఫోన్

- రాప్తాడులో దారుణం.. పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది దాడి
- విద్యార్థిని తల్లితో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా
- నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని హామీ
- చికిత్స వివరాలపై ఎమ్మెల్యే పరిటాల సునీతతో సమీక్ష
- గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



అనంతపురం జిల్లాలోని రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థిని తల్లితో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "మీరు ధైర్యంగా ఉండండి. మీ కుమార్తెను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేద్దాం. ప్రభుత్వం మీకు అండగా నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే పట్టుకుని చట్ట ప్రకారం

- మిగతా2లో...



2

జగన్ ఆస్తుల కేసు విచారణ ముమ్మరం..

- 45 డిశ్చార్జి పిటిషన్లపై విచారణ పూర్తి
- డిశ్చార్జి పిటిషన్లపై దూకుడుగా విచారణ
- సీబీఐ, ఈడీ కేసులపై కొనసాగుతున్న రోజువారీ విచారణ
- కేసుల భవిష్యత్తుపై సర్వత్ర ఉత్కంఠ

మా అమ్మాయి వివాహం యలహంక ఇంట్లో జరగడం లేదు..



- వేదిక మార్పుపై షర్మిల కీలక ప్రకటన
- కుమార్తె అంజిలి వివాహ వేదికను మార్చిన వైఎస్ షర్మిల
- వివాదాలకు దూరంగా ఉండేందుకే ఈ నిర్ణయమని వెల్లడి
- యలహంక ఇంట్లో కాకుండా వేరే చోట పెళ్లి వేడుక
- పెరిగిన ఇంట్లో పెళ్లి కావాలన్న బిడ్డ ఆశను నెరవేర్చలేకపోతున్నానని ఆవేదన

2

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు: పవన్ కల్యాణ్




- పై దాడి ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన
- నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై అనంతపురం కలెక్టర్‌తో ఆరా
- విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు..



- గ్రీన్ చానల్ ఏర్పాటుకు లోకేశ్ చొరవ
- ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిక
- మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలింపు
- మంత్రి నారా లోకేశ్ చొరవతో మెరుగైన వైద్యం ఏర్పాట్లు
- బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన లోకేశ్
- గ్రీన్ ఛానల్ కోసం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు
- అధికారులు, వైద్యులతో ఎప్పటికప్పుడు సమీక్ష

2



బంగాళాఖాతంలో రేపు సాయంత్రానికి తుపాను..

- ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం
- పటికి తుపానుగా మారే అవకాశం
- సోమ, మంగళవారాల్లో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని ప్రభుత్వ హెచ్చరిక

2

ఏపీలో రేపే మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

- సర్వం సిద్ధం.. ప్రతి పోలింగ్ కేంద్రంపై కెమెరా నీడ!
- ఆంధ్రప్రదేశ్‌లో పుర, నగర పాలక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- 36,351 మంది పోలీసులతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భారీ బందోబస్తు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు లేదా వెబ్‌కాస్టింగ్
- దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు
- ఓటర్లు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్ఈసీ పిలుపు

2

రాప్తాడు ఘటన.. బాధితురాలి తల్లికి చంద్రబాబు ఫోన్

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, విద్యార్థినికి అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే వరిటాల సునీతతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. ఇదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా అత్యుత్తమ చికిత్స అందించాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

జగన్ ఆస్తుల కేసు విచారణ ముమ్మరం..

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ అధినేత జగన్ ఆస్తుల కేసుల విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ ప్రత్యేక కోర్టు ఈ కేసుల విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఇండియా సిమెంట్స్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌లో దాఖలైన డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు ముగిశాయి. అనంతరం, భారతీ సిమెంట్స్ కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను న్యాయస్థానం ప్రారంభించింది. దశాబ్ద కాలంగా ఈ కేసులు విచారణ దశలోనే నిలిచిపోయాయని, వీటిని వేగవంతం చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో విచారణ ప్రక్రియ వేగమందుకుంది. హైకోర్టు ఆదేశాలతో సీబీఐ, ఈడీ కేసులపై న్యాయస్థానం రోజువారీ విచారణ చేపడుతోంది. ఇప్పటివరకు ఆరు సీబీఐ ఛార్జిషీట్లకు సంబంధించి మొత్తం 45 డిశ్చార్జి పిటిషన్లపై విచారణ పూర్తయింది. జగన్‌తో పాటు విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, మోపిదేవి వెంకటరమణ, పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య, అయోధ్యరామిరెడ్డి వంటి పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. విచారణ పూర్తయిన ఈ 45 డిశ్చార్జి పిటిషన్లపై సీబీఐ కోర్టు ఒకేసారి తన ఆదేశాలను వెలువరించనుంది. దీంతో ఈ కేసుల భవిష్యత్తుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఉన్మాది దాడిలో గాయపడిన విద్యార్థిని బెంగళూరు తరలింపు..

-మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా రాప్తాడులోని జడ్పీ హైస్కూల్‌లో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో ఈ ఏర్పాట్లు చకచకా జరిగాయి. బాలికను బెంగళూరులోని ప్రఖ్యాత మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించి, అత్యుత్తమ వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్, విద్యార్థినిని బెంగళూరు తరలించడానికి ముందే మణిపాల్ ఆసుపత్రికి చెందిన ఉన్నతస్థాయి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వివరించి, సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్స అందించాలని వారిని కోరారు. అంతేకాకుండా, అంబులెన్స్ వేగంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆసుత్రికి చేరుకునేందుకు వీలుగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వంతో మంత్రి లోకేశ్ నేరుగా సంప్రదింపులు జరిపారు. దాడి ఘటన తెలిసిన క్షణం నుంచే మంత్రి లోకేశ్.. పోలీసు, విద్య, జిల్లా అధికార యంత్రాంగాలను అప్రమత్తం చేశారు. ప్రతిక్షణం అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించారు. బాధితురాలికి మెరుగైన వైద్య సహాయం అందించడమే ఏకైక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, వైద్యులతో సమన్వయం చేసుకుంటూ బెంగళూరు తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థినిపై దాడి అమానుషం.. నిందితుడిని వదలొద్దు: పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. తరగతి గదిలోకి చొరబడి ఓ ఉన్మాది విద్యార్థినిపై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ఇలాంటి అమానుష ఘటనలకు సమాజంలో చోటు లేదని స్పష్టం చేశారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పవన్ కల్యాణ్.. అనంతపురం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన ఆరా తీశారు. దాడిలో గాయపడిన విద్యార్థినికి సాధ్యమైనంత మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. అదే ఘటనలో గాయపడిన మరో విద్యార్థినికి కూడా మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. బాధితురాలి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ దారుణ ఘటనపై తక్షణమే స్పందించి, కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.

విద్యార్థినిపై విద్యుత్ రంపంతో దాడి..

-మొదటిపేజీ తరువాయి

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకున్న దారుణ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. పదో తరగతి విద్యార్థినిపై క్లాస్‌రూమ్‌లోనే విద్యుత్ రంపంతో దాడి చేసిన నిందితుడిని పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉంది. ఆమెకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాప్తాడు స్కూల్‌లో చిన్నారిపై జరిగిన కిరాతక దాడి నన్ను తీవ్రంగా కలచివేసింది. నిందితుడిని పట్టుకుని అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని పోలీసులను ఆదేశించాను" అని ఆయన తెలిపారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉదయం తరగతి గదిలో పాఠం జరుగుతుండగా నిందితుడు లోపలికి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అతడిని అడ్డుకోబోయిన మరో విద్యార్థినికి కూడా గాయాలయ్యాయి. దాడికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఏపీలో రేపే మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పురపాలక, నగర పాలక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అనిల్ పునేఠా వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కెమెరాల నిఘా పరిధిలోకి తీసుకొచ్చామని, ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశంలో పూర్తి వివరాలు అందించారు.

-36 వేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రత

రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్థానిక ఎన్నికల కోసం 36,351 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, నార్మల్‌గా వర్గీకరించారు. హైపర్ సెన్సిటివ్ కేంద్రాల్లో 1+4 (ఒక అధికారి, నలుగురు సిబ్బంది), సెన్సిటివ్ కేంద్రాల్లో 1o3 పద్ధతిలో భద్రత కల్పిస్తున్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు, భద్రత కోసం 1,543 రూట్ మొబైల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించేందుకు డీఎస్పీ, అదనపు ఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులను అందుబాటులో ఉంచారు. పల్నాడు వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ఏపీ స్పెషల్ పోలీస్‌కు చెందిన 130 ప్లటూన్లను మోహరించారు. డీజీపీ కార్యాలయం నుంచి వరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, క్విక్ రియాక్షన్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయని పునేఠా వివరించారు.

-సుప్రీం ఆదేశాలతో సంపూర్ణ నిఘా

ఎన్నికల ప్రక్రియపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇప్పటికే 6,600 పోలింగ్ లొకేషన్లలో 12,000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5,500 సమస్యాత్మక (సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్) కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. కెమెరాలు లేని చోట్ల వీడియోగ్రఫీ, అది కూడా సాధ్యం కాని మారుమూల ప్రాంతాల్లో ల్యాప్‌టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట జరిగే ప్రతి కదలికను రికార్డు చేస్తామని అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలు చివరి నిమిషంలో వచ్చినా, సాధ్యమైనంత వరకు అన్ని కేంద్రాలను నిఘా పరిధిలోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని పునేఠా పేర్కొన్నారు.



-బరిలో 9,642 మంది అభ్యర్థులు.. 75 వేల సిబ్బంది

రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లు, 70 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కార్పొరేషన్ మేయర్/చైర్‌పర్సన్ పదవులకు 153 మంది, మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులకు 367 మంది పోటీలో ఉన్నారు. కార్పొరేషన్లలోని 922 వార్డులకు 3,773 మంది, మున్సిపాలిటీల్లోని 2,382 వార్డులకు 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం మీద వార్డు పదవుల కోసం 9,642 మంది పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను నజావుగా నిర్వహించేందుకు దాదాపు 75 వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. పోలింగ్ సిబ్బంది ఇప్పటికే డిస్పాచ్ కేంద్రాల నుంచి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలను మీడియాకు వెల్లడిస్తామని ఎస్ఈసీ తెలిపింది.

-ప్రశాంత వాతావరణానికి సహకరించండి

పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచాల్సిన అవసరం ఉందని ఎస్ఈసీ అనిల్ పునేఠా అభిప్రాయపడ్డారు. ఓటర్లలో చైతన్యం పెంచేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించామన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. కాగా, రాష్ట్రంలోని 8 మున్సిపాలిటీలు (పిడుగురాళ్ల, గుడిజాల, దాచేపల్లి, దార్ని, పలమనేరు, ప్రొద్దుటూరు, రాయచోటి, కమలాపురం) ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు జరగడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కువ కాలం అమల్లో ఉంటే అభివృద్ధి పనులు కుంటువడతాయని, అందుకే ఈ ప్రక్రియను త్వరగా ముగించడం అందరికీ శ్రేయస్కరమని పునేఠా పేర్కొన్నారు.

బంగాళాఖాతంలో రేపు సాయంత్రానికి తుపాను..

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు మరో తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసరాల్లోని అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది రేపు (ఆదివారం) సాయంత్రానికి తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతున్న ఈ వాయుగుండం, సోమవారం (నవంబర్ 2) సాయంత్రం నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఆంధ్రప్రదేశ్ తీరానికి సమీపంలోకి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోమ, మంగళవారాల్లో కోస్తాంధ్రా, రాయలసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రజలను అప్రమత్తం చేసింది. తుపాను ప్రభావంతో తీరం వెంబడి గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తెలిపింది. అందువల్ల మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఎన్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభర్ జైన్ సూచించారు. అధికార యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

మా అమ్మాయి వివాహం యలహంక ఇంట్లో జరగడం లేదు..

-మొదటిపేజీ తరువాయి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుమార్తె అంజిలి రెడ్డి వివాహ వేదికను మారుస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. బెంగళూరులోని యలహంక నివాసంలో జరగాల్సిన పెళ్లి వేడుకను, వేరొక ప్రదేశంలో నిర్వహించనున్నట్లు ఆమె శనివారం సోషల్ మీడియా వేదికగా తెలిపారు. వివాదాలకు తావివ్వకుండా, ప్రశాంతంగా వివాహం జరిపించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షర్మిల తన ఆవేదనను పంచుకున్నారు. "నాది కాని దానికోసం ఆశపడే నీచత్వం నాది కాదు. జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక, అప్పటి వరకు ఉమ్మడి ఆస్తిగా ఉన్న యలహంక ప్రాపర్టీ.. ఆస్తుల వంపకాల్లో భాగంగా, పూర్తిగా 100 శాతం నాకు, నా పిల్లల భాగానికి వచ్చింది. ఇది దేవుడి సాక్షిగా నిజం" అని స్పష్టం చేశారు. "నా బిడ్డల హక్కు కాబట్టి, నాన్న వైఎస్ఆర్ తిరిగిన ఇల్లు కనుక, నా కుమార్తె అంజిలి కోరినట్లుగా తన వివాహం అక్కడ చేయాలనుకున్నాం. సొంత ఇంట్లో బిడ్డ పెళ్లి చేయడం ప్రతి తల్లిదండ్రులకు అదృష్టమని మన తెలుగింట ఏ గుమ్మాన్ని అడిగినా చెబుతుంది. కానీ, తాను పెరిగిన ఇల్లే పెళ్లి వేదిక కావాలన్న నా బిడ్డ ఆకాంక్షను నెరవేర్చలేక పోయామని చాలా బాధపడుతున్నాం" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "వివాహ వేదిక విషయంలో జరుగుతున్న పరిణామాలను చూసి, నా బిడ్డ గురించి బాధపడిన ప్రతి ఒక్కరికీ నా వందనం. నా కుమార్తె అంజిలి పెళ్లి.. పెద్దలు కుదిర్చిన సంబంధం. వివాద రహితంగా, ఎలాంటి గొడవలు లేకుండా, వివాహం జరిపించాల్సిన బాధ్యత మా మీద ఉంది. అందుకే వైఎస్ అంజిలి రెడ్డి - సోమల రఘురామ్ రెడ్డిల పరిణయ వేడుకను యలహంక ఇంట్లో కాకుండా, వేరే ప్రదేశంలో బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో నిర్వహించాలని నిశ్చయించుకున్నాం. కాబోయే నవదంపతులకు తెలుగు ప్రజల ఆశీస్సులు, దీవెనలు ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నాం" అని షర్మిల రాసుకొచ్చారు.

చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు: నారా లోకేశ్

-రాప్తాడులో బాలికపై దాడిని తీవ్రంగా ఖండించిన మంత్రి లోకేశ్
-ఆడపిల్లల భద్రతకు భంగం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచేస్తామని హెచ్చరిక
-పాఠశాల తరగతి గదిలో విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఉన్మాది
-ధర్మవరం సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
-ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రులు దిగ్భ్రాంతి, కఠిన చర్యలకు ఆదేశాలు

అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడిపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, గుండె బరువెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. "చిన్నారి చెల్లిని క్లాస్ రూములో నెత్తుటి మడుగులో చూశాక కన్నీళ్లు ఆగడం లేదు. ఉన్మాది ఘాతుకం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది," అని ఆయన అన్నారు. ఆడపిల్లలు, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని, ఉన్మాదులను ఉక్కుపాదంతో అణిచివేస్తామని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే వాతావరణం సృష్టిస్తామని ఆయన స్పష్టం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించేవారు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

-అసలేం జరిగిందంటే..

రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి నేరుగా పదో తరగతి గదిలోకి ప్రవేశించి, అక్కడ ఉన్న విద్యార్థినిపై చెట్ల కొమ్మలు నరికే రంపంతో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో బాలిక ముఖం, తల, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను రక్షించేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దుండగుడు దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటనతో పాఠశాలలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఉపాధ్యాయులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి, తీవ్రంగా గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

-పోలీసుల అదుపులో నిందితుడు



ఘటన జరిగిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ధర్మవరం వైపు పారిపోతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ధర్మవరం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాధితురాలికి అతను దగ్గరి బంధువేనని స్థానికులు చెబుతున్నారు. వ్యక్తిగత కక్షల కారణంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

-సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత అమానుషమైన చర్య అని పేర్కొన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని, ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించి, బాలికకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అభివృద్ధి ఆకాంక్ష ప్రజలదైతే వాటిని నెరవేర్చే బాధ్యత కూటమిది

-కూటమి ప్రభుత్వం తోనే పులివెందుల పట్టణ అభివృద్ధి సాధ్యం
-అభివృద్ధి ఆకాంక్ష మీ వంతు, నెరవేర్చడం మా వంతు
-అందరి అభిప్రాయాలతోనే పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు
-పుర ప్రజలకు పిలుపునిచ్చిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31

పులివెందుల పట్టణ పరిధిలో అభివృద్ధి ఆకాంక్ష ప్రజలదైతే వాటిని నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వాన్నిదని, పుర పోరులో తూగుట్ల గీతా కుమారి విజయానికి సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , లోకేష్ బాబు మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని పరిపాలన సాగిస్తున్నారని, వారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ పులివెందుల మున్సిపాలిటీని అత్యధిక మెజార్టీతో గెలిపించి వారికి బహుమతిగా ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం ద్వారా పులివెందుల పట్టణ అభివృద్ధి సాధ్యమని, అస్తవ్యస్త విధానాలకు స్వస్తి పలికి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా వారి ఆలోచనల మేరకే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసి ఆచరణలోకి తీసుకువస్తామని పులివెందుల పుర ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఒక్క అవకాశం ఇచ్చి తమ అభివృద్ధి ఆకాంక్షను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు.



ఇందిరమ్మ, సర్దార్ పటేల్ జీవితాలు ప్రతి భారతీయుడికి ఆదర్శం, స్ఫూర్తిదాయకం

- దేశ సమైక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన త్యాగం చిరస్మరణీయం.. 565 సంస్థానాల విలీనం పటేల్ కార్యదక్షతకు నిదర్శనం: డాక్టర్ ఎన్. తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ, భారత మాజీ ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాలు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి కొనియాడారు. ఇందిరాగాంధీ 42వ వర్ధంతి, సర్దార్ పటేల్ 151వ జయంతి కార్యక్రమాలను శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా ఏడేళ్లపాటు సేవలందించి పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారని, 16 ఏళ్లపాటు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించి తనదైన ముద్ర వేశారని తెలిపారు. ఆమె గొప్ప పరిపాలనా దక్షరులని పేర్కొన్నారు.బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు, 20 సూత్రాల కార్యక్రమం అమలు, గరీబీ హటావో నినాదం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి వంటి కార్యక్రమాలు ఇందిరాగాంధీ పాలనా దక్షతకు నిదర్శనాలని వివరించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఇందిరాగాంధీ నాయకత్వాన్ని బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి అవర దుర్గామాతతో పోల్చారని గుర్తుచేశారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తురాలు ఇందిరాగాంధీ అని నివాళులర్పించారు.అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ పటిష్టతకు, విస్తరణకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి విశాల భారతావని ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ ఐక్యతకు పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ, సర్దార్ పటేల్ జీవితాలు నేటి తరానికి మార్గదర్శకాలని, వారి ఆశయాలు, సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చాగలేటి వెంకటేశు, తిరుమలశెట్టి వేమయ్య తదితరులు పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థినిపై దాడి కిరాతకం

-నిందితుడిని కఠినంగా శిక్షించాలి -- ఏ ఐ ఎస్ పి డిమాండ్.లి
-నిరసన తెలిపిన ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ కుమార్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31

అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ వ్యక్తి చెట్టు నరికే యంత్రంతో దాడికి పాల్పడిన ఘటనను ఆల్ ఇండియా స్టూడెంట్ పవర్ ఏ ఐ ఎస్ పి తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నిరసనగా పులివెందుల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ కుమార్ నిరసన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థినిపై దాడికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిదిగే దినేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను అభ్యసించే పాఠశాలల్లోనే వారికి రక్షణ లేకుండా పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతులు జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి చెట్టు నరికే యంత్రంతో పాఠశాలలోకి ప్రవేశించి విద్యార్థినుల మధ్య భయాందోళనలు సృష్టిస్తూ పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడటం అమానుషమని అన్నారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దాడికి పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా, విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తుంటే, అక్కడే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పాఠశాలల భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి! విద్యార్థినిపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం కఠిన శిక్ష వడేలా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్య సహాయం, మానసిక ధైర్యం కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాలల్లోకి అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులపై దాడులు జరిగితే ఏ ఏ ఐ ఎస్ పి చూస్తూ ఊరుకోదని, విద్యార్థుల హక్కులు, భద్రత, న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని సిదిగే దినేష్ కుమార్ స్పష్టం చేశారు. బాధిత విద్యార్థినికి న్యాయం జరిగే వరకు విద్యార్థి సంఘాలుగా తమ నిరసన గళాన్ని వినిపిస్తామని తెలిపారు.





ఆశీర్వదించండి– ప్రజా సేవలో భాగస్వామి అవుతా

-పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తా
-ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కౌన్సిలర్ల అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి
-కూటమి అభ్యర్థి మున్సిపల్ చైర్ పర్సన్ గీతా కుమారి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31

నేడు ఆదివారం జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందుల మున్సిపల్ చైర్పర్సన్ గా కూటమి అభ్యర్థిగా గీతా కుమారి తనను, కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన తూగుట్ల గీతాకుమారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పులివెందుల పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా కూటమి అభ్యర్థికి ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరుతూ, పులివెందుల పట్టణంలోని ప్రతి వార్డులోనూ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు కూటమికి అవకాశం కల్పించాలని, అభివృద్ధికి ప్రజల మద్దతు కోరుతూ పులివెందుల పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల మెరుగుదల వంటి ప్రజలకు అవసరమైన అంశాలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని కూటమి శ్రేణులు పేర్కొంటున్నాయి. పులివెందుల పట్టణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం అవసరమని కూటమి నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో చైర్‌పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీతాకుమారికి ప్రజలు అండగా నిలిచి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి శ్రేణులు కోరుతున్నాయి. ప్రజల ఆదరాభిమానాలు, ఆశీర్వాదాలతో గీతాకుమారి విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణ భవిష్యత్తు, అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, పులివెందుల పట్టణ ప్రజల ఆశీర్వాదమే తమకు బలమని పేర్కొంటూ, కూటమి అభ్యర్థి తూగుట్ల గీతాకుమారిని అత్యధిక మెజారిటీతో గెలిపిం ా ని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రజా తీర్పుతో పులివెందులలో మార్పు తథ్యం- పులివెందుల లో మున్సిపల్ పీఠం కూటమిదే

-ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా
-కుటుంబ పాలన పోయి.. ప్రజల పాలన రావాలన్నదే పులివెందుల ప్రజల ఆకాంక్ష
-తాగునీరు,డ్రైనేజీ, రహదారుల అభివృద్ధే ప్రధాన ఎజెండా
-నిజాయితీతో కూటమి గెలుపు కోసం పోరాటం
-తూగుట్ల మధుసూదన్ రెడ్డి ధీమా

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31

రానున్న పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి (టీడీపీ–జనసేన–బీజేపీ) బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.పులివెందుల మున్సిపల్ చైర్మన్ స్థానానికి తమ సతీమణి కూటమి తరఫున బరిలో నిలవనున్న నేపథ్యంలో ఆయన తాజా రాజకీయ పరిణామాలపై స్పందించారు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 40 వార్డుల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. పట్టణంలో ఇంకా 35 నుంచి 40 శాతం కాలనీలకు తాగునీరు సక్రమంగా అందడం లేదని,కూటమి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ పార్నపల్లి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.వెంకటాపురం, చిన్నరంగాపురం, పెద్దరంగాపురం, రోటరీపురం వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పారు.పేద,మధ్యతరగతి వర్గాలకు శుభకార్యాలు, ఫంక్షన్లు చేసుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాళు ా నిర్మిస్తామన్నారు.టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పులివెందులలో సమన్వయంతో ఉమ్మడిగా పనిచేస్తున్నారని తెలిపారు. కూటమి అభ్యర్థుల ఎంపికలో ఎటువంటి విభేదాలు లేవని,అందరం ఒక్కటిగా కలిసి ఎన్నికల క్షేత్రంలోకి దిగుతున్నామని స్పష్టం చేశారు.కౌన్సిలర్లు గానీ, కార్యకర్తలు గానీ ప్రలోభాలకు గురయ్యే పరిస్థితి లేదని,నిజాయితీతో కూటమి గెలుపు కోసం పోరాడతారని పేర్కొన్నారు. సాధారణ ఎన్నికలు వేరు, స్థానిక సంస్థల ఎన్నికలు వేరని,స్థానిక ఎన్నికల్లో పార్టీల కంటే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసే వ్యక్తులకే ఓటర్లు పట్టం కడతారని మధుసూదన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పులివెందులలో ఏళ్ల తరబడి సాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడి, ప్రజాపాలనను తీసుకురావాలని పట్టణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారని,ప్రజా తీర్పుతో పులివెందులలో మార్పు తథ్యమని ఆయన స్పష్టం చేశారు.



కమల్ అమృత్ వాణి-302



జీర్ణవస్త్రైః పరిత్యాగో న సర్వదా హితావహః।
సంరక్షణేన సంస్కారః పునరుపయోగే వర్ధతే॥

తాత్పర్యం.దవస్తువు పాతబడిందని వెంటనే పారవేయడం వివేకవంతమైన అలవాటు కాదు.చిన్న మరమ్మతుతో ఉపయోగపడే వస్తువులను తిరిగి బాగుచేసుకోవచ్చు.విరిగిన కుర్చీ, పాడైన పుస్తకం, పనిచేయని పరికరం వాటికి మరో అవకాశం ఇవ్వవచ్చు.ప్రతి వస్తువు వెనుక ప్రకృతి వనరులు, మానవ శ్రమ దాగి ఉంటాయి.వాటిని నిర్లక్ష్యంగా పారవేయడం వనరుల వృథాకు దారితీస్తుంది.మరమ్మతు చేయడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా వృథా కూడా తగ్గుతుంది.పిల్లలకు వస్తువులను జాగ్రత్తగా ఉపయోగించడం నేర్పాలి. కొత్తదాన్ని కొనడంలోనే అభివృద్ధి లేదు; ఉన్నదాన్ని నిలబెట్టడంలోనూ విలువ ఉంది.వినియోగంలో బాధ్యత, సంరక్షణలో వివేకం ఉంటే జీవనశైలి సుస్థిరమవుతుంది.

కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఏఐటీయూసీ 107వ వ్యవస్థాపక దినోత్సవం.. వేంపల్లిలో జెండా ఆవిష్కరణ

-కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి.. బళ్లారపు రామాంజనేయులు



వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వేంపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లె నాలుగు రోడ్ల కూడలి వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బళ్లారపు రామాంజనేయులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి దేశ కార్మికవర్గ హక్కుల సాధనలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ వథకాలు సక్రమంగా అమలు చేయాలని, కార్మికుల పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు అందించాలని కోరారు. 50 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు సంఘటితంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి చర్ల బాలాజీ, మండల అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు, చలపతి, సిద్ధయ్య, బాబా, ఫక్రుద్దీన్, రామాంజి, శీను, బాబు, సుబ్బారావు, చిన్న ఉల్లి భాష, శీను, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం





-లింగాల కదిలించే వార్త అక్టోబర్ 31

నవధాన్యాలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం అని, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు లింగాల మండలం అక్కులాగారిపల్లి గ్రామం లోని చీని రైతు నర్రాల రామ్మోహన్ రెడ్డి, పెద్దకూడాలా ఎక్స్ ఆర్మీ గోపాల్ రెడ్డి పొలం లో ప్రధాన పంట చీని మధ్యలో నవధాన్యాలు విత్తనాలు 5 ఎకరాలు విత్తడం జరిగింది ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవధాన్యాలు వేసుకోవడం వలన ఆర్గానిక్ కార్బనము వస్తుంది అదేవిధంగా నవధాన్యాల మొక్కల వేర్ల నుండి భూమికి కావలసిన పోషకాలు అందుతాయి నీటిని భూమిలో పట్టి ఉంచే గుణాన్ని కలిగించుతాది అదే విధంగా ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందిస్తాయి పీఎండీయస్(నవధాన్యలు) సాగు చాలా మంచిది ప్రతి రైతు కూడా కాలి భూముల్లో వేసుకొని వాటిని చెట్లు మోదుల్లో అచ్చదన గా పశువు లకు మెత గా వాడు కోవచ్చు అన్నారు . ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ జయ నాయక్ మాట్లాడుతూ నవదన్యాలు కాలిగా ఉన్న పొలాల్లో వేసుకోవడం వలన ఆ మొక్కలు వేర్లు నుండి భూమి సారవంత మైన మట్టిని కొట్టుకొని పోకుండా కాపాడుతుంది భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచుకొనే గుణాన్ని కలుగు తుంది ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , ఐసీర్పీ. ,యశోద, ,రైతులు పాల్గొన్నారు

నవంబర్ 1: భాష ఆధారంగా మారిన భారత మ్యాప్

కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్' 9848493223.



భారత చరిత్రలో నవంబర్ 1 కేవలం ఒక తేదీ కాదు: దేశ పరిపాలనా, సాంస్కృతిక స్వరూపాన్ని కొత్తగా తీర్చిదిద్దిన రోజు. వేర్వేరు సంవత్సరాల్లో ఇదే తేదీన భారత పటం కొత్త రూపం దాల్చడంతో, అనేక రాష్ట్రాలు ఈ రోజున తమ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. స్వాతంత్ర్యం తర్వాత దేశం ముందున్న అతిపెద్ద సవాలు వైవిధ్యాన్ని కాపాడుతూ మెరుగైన పాలన అందించడం. ప్రజలు తమ భాష, సంస్కృతి ఆధారంగా రాష్ట్రాలను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ ఏర్పడింది, దాని సిఫార్సుల మేరకు 'రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, 1956' ఆమోదం పొందింది. 1956 నవంబర్ 1న ఇది అమల్లోకి వచ్చి, భాషా ప్రాతిపదికన రాష్ట్ర సరిహద్దులు ఖరారయ్యాయి. ఈ రోజున ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మైసూరు రాష్ట్రం (ప్రస్తుత కర్ణాటక) కొత్త రూపంలో ఏర్పడ్డాయి. తెలుగు మాట్లాడే ప్రాంతాలు కలిసి ఆంధ్రప్రదేశ్ రూపొందగా, మలయాళ ప్రాంతాలు కలిసి కేరళ ఏర్పడింది. రాజస్థాన్, అప్పటి మద్రాసు రాష్ట్ర సరిహద్దులు కూడా పునర్నిర్మాణమయ్యాయి. ఢిల్లీ, అండమాన్--నికోబార్, లక్షద్వీప్‌లకు కేంద్రపాలిత ప్రాంత హోదా కూడా ఇదే రోజున లభించింది. ఆ తర్వాత కూడా ఈ మార్పుల ప్రయాణం కొనసాగింది. 1966 నవంబర్ 1న పంజాబ్ పునర్వ్యవస్థీకరణతో హరియాణా కొత్త రాష్ట్రంగా అవతరించింది, చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతమైంది. 1973 నవంబర్ 1న మైసూరు పేరు 'కర్ణాటక'గా మారింది; ఇది ఆ ప్రాంత భాషా, సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచింది. ఇక 2000 నవంబర్ 1న మధ్యప్రదేశ్ నుంచి విడిపోయి ఛత్తీస్‌గఢ్ దేశంలోని 26వ రాష్ట్రంగా ఏర్పడింది; గిరిజనులు అధికంగా ఉన్న ఆ ప్రాంతానికి తమ అభివృద్ధి ఆకాంక్షలకు తగిన పాలన లభించింది. ఈ పరిణామాల్లోని అసలు సందేశం ఏమిటంటే, భారత ప్రజాస్వామ్యం భాషా, ప్రాంతీయ వైవిధ్యాన్ని విభజనకు కారణంగా కాక, ఐక్యతకు బలంగా మలచుకుంది. ప్రజల ఆకాంక్షలను వినిపించుకుని రాష్ట్రాలను ఏర్పరచడం మన సమాఖ్య వ్యవస్థ పరిణతికి నిదర్శనం. ఈ రాష్ట్రాల అవతరణ దినోత్సవాలు జరుపుకునే ఈ సందర్భం, మన భాష, జానపద కళలు, సంప్రదాయాలు, విజయాల పట్ల గర్వపడే అవకాశం. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే ఈ వారసత్వాన్ని భవిష్యత్తులోనూ కాపాడుకుంటామని సంకల్పించే రోజు కూడా ఇదే. భారతదేశ బలం దాని వైవిధ్యంలోనే ఉందని నవంబర్ 1 మనకు గుర్తు చేస్తుంది. హైదరాబాద్,తెలంగాణ 9848493223

కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

లక్ష్మీదేవమ్మ విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ఉమ్మడి ప్రచారం







-జనసేన అభ్యర్థిని సొంత పార్టీ అభ్యర్థిగా భావించి పనిచేస్తున్నాం..

కూటమి నాయకుల వెల్లడి

వేంపల్లె అక్టోబర్ 31(కదిలించే వార్త):

వేంపల్లె మండల జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న బెస్త లక్ష్మీదేవమ్మ విజయమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థి గెలుపు కోసం పార్టీలకతీతంగా ఐక్యంగా పనిచేస్తూ ఓటర్లను కలుస్తున్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ జనసేన అభ్యర్థి లక్ష్మీదేవమ్మను తమ సొంత పార్టీ అభ్యర్థిగా భావించి టీడీపీ శ్రేణులు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నాయని తెలిపారు. ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థికి మద్దతు కూడగడుతున్నారని పేర్కొన్నారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయని కూటమి నాయకులు విమర్శించారు. సిమెంట్ రోడ్లను తవ్వి పనులు పూర్తిచేయకుండా అర్ధాంతరంగా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల నియోజకవర్గంలో బీటెక్ రవి నాయకత్వంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో దెబ్బతిన్న సిమెంట్ రోడ్ల పునర్నిర్మాణంతో పాటు తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నాయకులు తెలిపారు.నవంబర్ 5న జరగనున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి బెస్త లక్ష్మీదేవమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేంపల్లె మండల ఓటర్లకు కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఐటీలకు దీటుగా ఆర్‌జీయూకేటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం







-ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించిన ఆర్జీయూకేటీ ఛాన్సలర్.. విద్యా ప్రమాణాలు, పరిశోధన, మౌలిక సదుపాయాలపై సమీక్ష

వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)ను భారతీయ సాంకేతిక విద్యా సంస్థలైన ఐఐటీలకు దీటుగా అభివృద్ధి చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అత్యుత్తమ విద్యాసంస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆర్జీయూకేటీ ఛాన్సలర్ పేర్కొన్నారు. ఈ దిశగా విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమష్టి కృషి అవసరమని స్పష్టం చేశారు.ఈ మేరకు అక్టోబర్ 29, 30 తేదీల్లో ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించిన ఛాన్సలర్ రెండు రోజులపాటు క్యాంపస్‌లోని విద్యా, పరిపాలనా విభాగాలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సందర్శనలో భాగంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఛాన్సలర్ పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, క్యాంపస్‌లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు అనంతరం వివిధ విభాగాల్లోని ప్రయోగశాలలను సందర్శించి, అందుబాటులో ఉన్న పరికరాలు, ప్రయోగశాల సదుపాయాలు, విద్యార్థులకు అందిస్తున్న ప్రాయోగిక విద్యా అవకాశాలపై అధ్యాపకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెచ్‌కేఎం మెస్ వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.విభాగాధిపతులు, విశ్వవిద్యాలయ స్టాట్యూటరీ అధికారులు, అసోసియేట్ డీన్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యా ప్రమాణాలు, బోధన, అభ్యసన విధానాలు, పరిశోధన కార్యక్రమాలు, సంస్థాగత అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.పాత క్యాంపస్‌లోని వీయూనీ విద్యార్థులతో ఛాన్సలర్ ప్రత్యేకంగా సమావేశమై ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థులు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతోపాటు నూతన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉద్బోధించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ కళారూపాల ద్వారా తమ ప్రతిభ, సృజనాత్మకతను చాటిన విద్యార్థులను ఛాన్సలర్ అభినందించారు. విద్యతోపాటు సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.క్యాంపస్‌లో నిర్మాణం పెండింగ్‌లో ఉన్న ఆడిటోరియం పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా, సాంస్కృతిక, ఇతర సంస్థాగత కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ముఖ్యమని పేర్కొన్నారు.ఆర్జీయూకేటీని ఐఐటీల స్థాయికి దీటుగా తీర్చిదిద్దాలంటే విద్యా నాణ్యతతోపాటు పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఆధునిక ప్రయోగశాలలు, విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఛాన్సలర్ ఆకాంక్షించారు.ఛాన్సలర్ రెండు రోజుల పర్యటనతో క్యాంపస్‌లోని ప్రస్తుత సదుపాయాలపై సమీక్ష జరగడంతోపాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల అవసరాలపై దిశానిర్దేశం లభించింది. సాంకేతిక విద్య, పరిశోధన రంగాల్లో ఆర్జీయూకేటీని అత్యుత్తమ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలనే పిలుపుతో పర్యటన ముగిసింది.

ఆంజనేయునికి విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 31



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడులో బాలికపై ఘటన బాధాకరం..
నిందితుడికి కఠిన శిక్ష పడాలి

-బాలికల భద్రతకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించరాదు: టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

వేంపల్లె అక్టోబర్ 31(కదిలించే వార్త):



రాప్తాడులో పాఠశాల విద్యార్థినిపై జరిగిన ఘటన అత్యంత బాధాకరమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బాలికల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి దుశ్చర్యలను ఏమాత్రం ఉపేక్షించరాదన్నారు. ఘటనకు బాధ్యుడైన నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాలికల భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, నిందితుడికి కచ్చితంగా కఠిన శిక్ష పడేలా చూడాలని ఎం. వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

కత్తులూరు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

-మిట్టపల్లె, ఎస్సీ కాలనీ, తాటిమాకులపల్లెలో ఇంటింటి ప్రచారం

వేంపల్లె అక్టోబర్ 31(కదిలించే వార్త):



వేంపల్లె మండలంలోని కత్తులూరు గ్రామ పంచాయతీ పరిధిలో మిట్టపల్లె, ఎస్సీ కాలనీ, తాటిమాకులపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి చిన్న కుమారుడు తుషార్ నాగిరెడ్డి, వేంపల్లి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కల్లూరి చంద్ర ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బత్తల వెంకట శివమ్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వైకాపా నేతలు అడ్డదారులు

-వైసీపీ కుట్రల గుట్టురట్టు-అవినాష్ రెడ్డి బాగోతం బయటపెట్టిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31



పులివెందులలో ఆదివారం, జరగబోయే పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని వైసీపీ నాయకులు భారీ కుట్రలకు తెరలేపారని బీటెక్ రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైకాపా నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. పులివెందుల మున్సిపాల్ కు ఎలాంటి సంబంధం లేని వైసీపీ గుండాలను, బయటి వ్యక్తులను వారి ఆడిటోరియంలో తీసుకువచ్చారని, వారిని వెంటనే పులివెందుల నుంచి బయటకు పంపించి అరెస్టు చేయాలని పోలీసు అధికారులను కోరుతున్నట్లు బీటెక్ రవి తెలిపారు. భాగంగానే వారి సొంత మీడియా వాహనాలకు వారే నిప్పుపెట్టుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నారు.. ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ మీద నెట్టేయాలని చూస్తున్నారని బీటెక్ రవి విమర్శించారు. వైసీపీ అరాచకాలను పులివెందుల ప్రజలు గమనించాలని, ఈసారి ప్రజాస్వామ్యయుతంగా మాకు కూడా ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో ఘనంగా గూగుల్ డెవ్‌ఫెస్ట్--2026

- ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై నిపుణుల శిక్షణ.. విద్యార్థులకు నూతన ఆవిష్కరణలపై అవగాహన

వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):





రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెజ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో గూగుల్ డెవ్‌ఫెస్ట్--2026 సాంకేతిక సదస్సును ఘనంగా నిర్వహించారు. 'దృష్టి--ఇన్నోవేట్ విత్ ఏఐ' ఇతివృత్తంతో అక్టోబర్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో కృత్రిమ మేధస్సు (ఏఐ), క్లౌడ్ టెక్నాలజీలపై నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్, వైస్‌ఛాన్సలర్ (ఎఫ్ఏసీ) ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్‌కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్, శ్రీకాకుళం డైరెక్టర్ ప్రొఫెసర్ గిరిధర్ మద్రాస్, ఒంగోలు డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్ర, నూజీవీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.ఎస్.ఎన్.వి. గోపాలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనతో ప్రారంభమైన కార్యక్రమంలో ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డైరెక్టర్లు, రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. గూగుల్ డెవ్‌ఫెస్ట్ వంటి సదస్సులు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.అనంతరం ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. రావు, గూగుల్ డెవలపర్ గ్రూప్ (విజయవాడ) ప్రతినిధులు సంయుక్తంగా డెవ్‌ఫెస్ట్--2026ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అవకాశాలు, నూతన ఆవిష్కరణల ప్రాధాన్యతను వివరించారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.రెండు రోజులపాటు నిర్వహించిన సదస్సులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీలపై వలువురు సాంకేతిక నిపుణులు ప్రత్యేక ప్రసంగాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య వక్తలుగా డాక్టర్ వి.ఎస్.కె. మూర్తి బలిజేపల్లి, మురళీకృష్ణ గార్లపాటి, మధు వడ్లమాని, మనం నాగ మణికంఠ, కళ్యాణ్ దీక్షిత్ తదితరులు పాల్గొని తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.మొదటి రోజు ఏఐ ఏజెంట్ వర్క్‌షాప్ నిర్వహించగా, రెండో రోజు టెక్నికల్ టాక్స్‌తో పాటు హ్యాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు. నూతన ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చుకునే విధానాలపై నిపుణులు వలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులు, గౌరవ వక్తలకు జ్ఞాపికలు అందజేశారు. చివరగా వందన సమర్పణ, జాతీయ గీతంతో సదస్సు ముగిసింది.ఈ సాంకేతిక సదస్సు విజయవంతం కావడంలో కన్వీనర్లుగా శ్యామ్ పెరిక, డాక్టర్ ఎస్. మహబూబ్ జిలాని, డాక్టర్ రత్నకుమారి చల్లా, కో-కన్వీనర్లుగా డాక్టర్ బి.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ వి. రవికుమార్, డాక్టర్ ఎం. భాస్కరయ్య, డాక్టర్ జె. దీప్తి, జి.ఎన్. సుందర్ కీలక పాత్ర పోషించారు.మొత్తంగా గూగుల్ డెవ్‌ఫెస్ట్--2026 విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతోపాటు, నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించేందుకు, పరిశ్రమల నిపుణులతో అనుసంధానం ఏర్పరచుకునేందుకు మంచి వేదికగా నిలిచింది.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, ప్రజల సొత్తు

-పులివెందులలో దొంగ ఓట్లకు కుట్ర

-ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలి

-వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు,బెదిరింపులు

-కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31



ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు హక్కు సొత్తుతో సమానమని అలాంటి ఓటు హక్కును దొంగలించే ప్రయత్నం చేయడం సరికాదని, ఎన్నికల రోజు బయటి ప్రాంత వ్యక్తులను తరలించి వారితో దొంగ ఓట్లు వేయించే ప్రయత్నాన్ని తెదేపా నేతలు కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియా ద్వారా మరియు వినతుల ద్వారా ఎలక్షన్ కమిషన్లకు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి సంకేతం అర్థం కావడం లేదని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నందర్భంగా ఉన్నటువంటి పరిస్థితులను ఆయన తెలియజేస్తూ జమ్మలమడుగు ప్రచార ముగింపు సమయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ నేతల కార్లను ధ్వంసం చేశారని,ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని, కడపలోనూ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మైదుకూరు,ప్రొద్దుటూరు,జమ్మలమడుగు, కమలాపురం తదితర ప్రాంతాల నుంచి వేలాది మందిని,కిరాయి మూకలను పులివెందులకు రప్పించి పోలింగ్‌ను అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.ప్రజల ఓటు హక్కును వేరొకరికి ఇవ్వవద్దని,భయపడకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటును తామే స్వయంగా వినియోగించుకోవాలని కోరారు.దొంగ ఓట్లు వేసేందుకు ఇతరుల హక్కులను కాలరాయవద్దని హెచ్చరించారు .మున్సిపాలిటీ పరిధిలోని వలు వార్డుల్లో అసలైన ఓటర్లకు స్లిప్పులు చేరకుండా తొక్కిపెట్టి,వాటిని దొంగ ఓట్లు వేసే వారికి ఇచ్చేందుకు అధికారులు, టీడీపీ శ్రేణులు కలిసి కుమ్మక్కయ్యారని విమర్శించారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి పోలింగ్ బూత్‌లో సీసీ కెమెరాల నిఘా ఉంచాలని, రికార్డులను భద్రపరచాలని, ఏజెంట్లకు పూర్తి భద్రత కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. పోలింగ్‌లో జరిగే అక్రమాలపై ఎన్నికల పిటిషన్లు వేసి అన్యాయాలను నిరూపిస్తామని స్పష్టం చేశారు.స్థానిక పరిస్థితుల దృష్ట్యా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటన షెడ్యూల్‌లో మార్పు జరిగిందని వెల్లడించారు.

ఓటమి భయంతోనే వైకాపా నేతలు అడ్డదారులు

-వైసీపీ కుట్రల గుట్టురట్టు-అవినాష్ రెడ్డి బాగోతం బయటపెట్టిన బీటెక్ రవి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31

పులివెందులలో ఆదివారం, జరగబోయే పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని వైసీపీ నాయకులు భారీ కుట్రలకు తెరలేపారని బీటెక్ రవి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైకాపా నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. పులివెందుల మున్సిపాల్ కు ఎలాంటి సంబంధం లేని వైసీపీ గుండాలను, బయటి వ్యక్తులను వారి ఆడిటోరియంలో తీసుకువచ్చారని, వారిని వెంటనే పులివెందుల నుంచి బయటకు పంపించి అరెస్టు చేయాలని పోలీసు అధికారులను కోరుతున్నట్లు బీటెక్ రవి తెలిపారు. భాగంగానే వారి సొంత మీడియా వాహనాలకు వారే నిప్పుపెట్టుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నారు.. ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ మీద నెట్టేయాలని చూస్తున్నారని బీటెక్ రవి విమర్శించారు. వైసీపీ అరాచకాలను పులివెందుల ప్రజలు గమనించాలని, ఈసారి ప్రజాస్వామ్యయుతంగా మాకు కూడా ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి జోగయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-బ్రహ్మంగారిమఠంలో మాజీ ఎమ్మెల్యే శెట్టివల్లి రఘురామిరెడ్డి ఇంటింటి ప్రచారం

-సంక్షేమ పాలనకే ప్రజలు మద్దతు

- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబరు 31



బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి జోగయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు శెట్టివల్లి రఘురామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బ్రహ్మంగారిమఠంలోని మెయిన్ బజార్, ప్రభునగర్ తదితర ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు, అడ్డంకులకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం ఎలాంటి భయాందోళనలకు తావులేకుండా ప్రచారంలో పాల్గొనాలని పేర్కొన్నారు.

-ఘన స్వాగతం... ఉత్సాహంగా యువత

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న శెట్టివల్లి రఘురామిరెడ్డికి స్థానిక ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. శెట్టివల్లితో ఫొటోలు దిగేందుకు యువకులు విశేష ఆసక్తి కనబరిచారు.

-కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు

ఈ ప్రచార కార్యక్రమంలో సన్‌రైజ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ వాకా మల్ల రాజగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్, విశ్వబ్రాహ్మణ మాజీ డైరెక్టర్ గోడ్లవీటి సుబ్రహ్మణ్యం, మైదుకూరు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మైదుకూరు నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెల్లటూరు శివారెడ్డి, మండల యువజన అధ్యక్షుడు వసుపులేటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తిప్పన నాగార్జున నాయుడు, బీసీ మండల అధ్యక్షుడు బండి సుబ్బరాజా, మార్కెట్ మాజీ డైరెక్టర్ శంకర్ రెడ్డి, బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్తా శ్రీరాములు తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం.

-ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి

-పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ..

-ప్రత్యేక వాహనాల్లో కేంద్రాలకు తరలింపు

-సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31



వైఎస్సార్ కడప జిల్లాలో నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం పులివెందుల జేఎన్టీయూ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు సదుపాయాలపై పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా సాగుతోందని, పోలింగ్ ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో సాగేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. కడప నగరపాలక సంస్థతో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయని, మిగిలిన చోట్ల ఏకగ్రీవం కావడంతో ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. మొత్తం ఏడు పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశామన్నారు.

-7 కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రి పంపిణీ..

బద్వేలు, జమ్మలమడుగు, కడప, మైదుకూరు, పులివెందుల, రాజంపేట, ఎర్రగుంట్లలో ఏడు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల నుంచే పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని అందజేశారు. సామగ్రిని సరిచూసుకున్న అనంతరం ప్రత్యేక వాహనాల్లో పోలీసు భద్రత మధ్య సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పంపించారు. పోలింగ్ సిబ్బంది సాయంత్రం 5.30 నుంచి 6 గంటలలోపు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.



ఈ ఏడు కేంద్రాలనే ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రాలు, భద్రపరిచే గదులు, ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా కూడా సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బందికి తాగునీరు, భోజనం, కూర్చునే సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు కల్పించారు.

-560 పోలింగ్ కేంద్రాలు.. 6.20 లక్షల బ్యాలెట్ పత్రాలు..

జిల్లాలో మొత్తం 560 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 4,39,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 6,20,650 బ్యాలెట్ పత్రాలు, 1,613 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామని, ఇందులో 10 శాతం అదనపు నిల్వ కూడా ఉందన్నారు. ప్రధాన అవసరానికి 5,63,981 బ్యాలెట్ పత్రాలు ఉండగా, అదనంగా 56,398 పత్రాలను సిద్ధంగా ఉంచారన్నారు. అలాగే 1,464 బ్యాలెట్ బాక్సులను అవసరానికి అదనంగా 149 బాక్సులను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నాలుగు చొప్పున ఓటర్ల జాబితా ప్రతులు, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలతో పాటు ఎన్నికలకు అవసరమైన పత్రాలు, కవర్లు, బాణం గుర్తు రబ్బరు ముద్రలు, చెరగని సిరా తదితర సామగ్రిని అందజేసినట్లు తెలిపారు.

-సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు..

గత నామినేషన్ల సమయంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కడప, పులివెందుల, జమ్మలమడుగు ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను కూడా సిద్ధంగా ఉంచామన్నారు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు నీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులను నిశితంగా గమనించేందుకు 208 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు.పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపునకు 62 మార్గాలను ఖరారు చేసి 169 వాహనాలను ఏర్పాటు చేశామని, వీటిలో 67 ఆర్టీసీ బస్సులు, 92 చిన్న బస్సులు, 10 టూఫాన్ వాహనాలు ఉన్నాయి. ప్రతి మార్గానికి ప్రత్యేక అధికారులను నియమించి ప్రయాణాన్ని పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామన్నారు.బ్యాలెట్ పెట్టెలు, ఎన్నికల సామగ్రిని పోలీసు భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో తరలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులకు ఈ వాహనాల్లో ప్రయాణించేందుకు అనుమతి లేదు. ఎన్నికల విధులకు కేటాయించిన వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించకుండా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

మున్సిపల్ ఎన్నికలు పటిష్టమైన బందోబస్తు

-శాంతియుతంగా ఎన్నికలు జరపడమే లక్ష్యం

-డీఐజీ కోయ ప్రవీణ్

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 31



పులివెందుల మున్సిపాలిటీలో జరిగే 2 వ ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు గట్టి చర్యలు తీసుకున్నట్లు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి 40 వార్డులకు గాను 80 పోలింగ్ బూత్ లు అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రింగ్ రోడ్డు ల చుట్టూ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వేరే ప్రాంతాల నుంచి జనాలు రాకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఒంటిగంట ప్రాంతంలో బెంగళూరు నుంచి పులివెందులకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకుని నాలుగు గంటలకు తిరిగి బెంగళూరు వెళ్తారని తమకు సమాచారం అందిందనట్లు ఆయన తెలిపారు. జగన్ పర్యటన దృష్ట్యా బందోబస్తు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి 40 వార్డులకు గాను అన్ని వార్డులు సమస్యాత్మక వార్డులుగా గుర్తించామని స్పెషల్ పార్టీ పోలీసులతో గట్టి నిగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు చర్యలు చేపట్టాలని రాజకీయ పార్టీలు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు డి. ఎన్. పి మురళి నాయక్ పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీని బలిలో టీడీపీ సుడిగాలి పర్యటన

-ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసిన టీడీపీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య

-నాయకులంతా ఏకతాటిపై నిలిచి విజయం కోసం శ్రమించాలి: నాగిపోగు పుల్లయ్య పిలుపు

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 31



బ్రహ్మంగారిమఠం జెడ్పీటీసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తమ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. జెడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి నాగిపోగు పుల్లయ్య మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ ఇంటింటి ప్రచారంతో ప్రజలకు దగ్గరవుతున్నారు. పార్టీ మండల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని నియోజకవర్గంలో విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల వరిధిలోని టీడీపీ నాయకులంతా ఏకతాటిపై నిలిచి నాగిపోగు పుల్లయ్య గెలుపే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. శనివారం మండల నాయకులు ముదుమాల పోల్ రెడ్డి, చిన్నపల్లె సుబ్బారెడ్డిల నేతృత్వంలో ప్రచార వర్వం కొనసాగింది. మాజీ ఎంపీ పీ.నీ. వీరనారాయణరెడ్డి స్వగ్రామమైన చంచలగారిపల్లెలో అభ్యర్థి



పుల్లయ్యతో కలిసి నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలిసి మద్దతు కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. అనంతరం మాజీ సర్పంచ్ చిలమల నారాయణ యాదవ్ స్వగ్రామమైన శ్రీరామ్‌నగర్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, జెడ్పీటీసీగా తనను ఆదరించి గెలిపిస్తే మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అభ్యర్థి పుల్లయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల స్థాయి వివిధ విభాగాల నాయకులు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వేళ టీడీపీకి భారీ షాక్

-టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కదరంపల్లి నాయకులు



కదిలించే వార్త -- అక్టోబర్ 31, శ్రీ సత్యసాయి జిల్లా:

స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల వేళ టీడీపీకి భారీ షాక్ తగిలింది. కొత్తచెరువు మండలం నారేవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కదరంపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఆ పార్టీని వీడి పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీ ప్రభుత్వంలో తమకు ఆశించిన స్థాయిలో సంక్షేమ పథకాలు అందకపోవడంతో పాటు, పార్టీ నుంచి తగిన సహాయ సహకారాలు లభించకపోవడంతో అసంతృప్తికి గురై పార్టీని వీడినట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పుట్టపర్తిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సమక్షంలో నారేవల్లికి చెందిన చంద్రారాయుడు, రామన్న, ప్రసాద్, పోతలయ్య తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

-వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం



వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

భారత ఉక్కు మనిషి, దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని వేంపల్లెలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలోని 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. ఆయన దూరదృష్టి, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.విద్యార్థులు కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యత, సమగ్రతను పాటిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల సమావేశం విజయవంతం

-సేవా కార్యక్రమాల విస్తరణకు కార్యాచరణ.. సభ్యత్వం పెంపునకు నిర్ణయం





వేంపల్లె అక్టోబర్ 31 (కదిలించే వార్త):

మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేంపల్లె మండల స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు, భవిష్యత్తులో నిర్వహించాల్సిన సామాజిక సేవా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి సంస్థ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, యోగేశ్వరబాబు హాజరై సభ్యులకు పలు సూచనలు, సలహాలు అందించారు.వేంపల్లె మండల కమిటీ తరఫున చైర్మన్ చక్రపాణిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ బాలాజీ, కోశాధికారి ధనుంజయ, బోర్డు సభ్యులు నాగభూషణ, చలపతి, కొప్పల గంగయ్య, డాక్టర్ రంగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేంపల్లె పరిసర గ్రామాల్లో సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, వాటిని ప్రజలకు చేరువ చేయడంపై చర్చించారు. సంస్థ సభ్యత్వాన్ని పెంచడంతో పాటు సమీప గ్రామాలు, వ్యాపార వర్గాలకు చెందిన సేవాభావం కలిగిన వ్యక్తులను సంస్థలో భాగస్వాములను చేయాలని నిర్ణయించారు.సభ్యులందరూ ఐకమత్యంతో, సమన్వయంతో పనిచేస్తూ సమాజాభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆశయంతో పేదలు, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.సమావేశానికి హాజరై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించిన జిల్లా అధ్యక్షుడు, కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థులు సెలెక్ట్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31



పులివెందుల బెస్తవారిపల్లి నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం బాయ్స్ నందు చదువుతున్న విద్యార్థులు ఎస్జీఎఫ్ అండర్ 17 అథ్లెటిక్స్ లో జి. సాయి కృష్ణ 100 మీటర్స్ లో మొదటి స్థానం, 200 మీటర్స్ రెండో స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. అథ్లెటిక్స్ లో 60 మీటర్స్ లో మొదటి స్థానం, లాంగ్ జంప్ మొదటి స్థానం సాధించి జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. ఎస్ జి ఎఫ్ అండర్ 17 సాఫ్ట్ బాల్ లో పి.మహేష్ రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థులు సెలెక్ట్ కావడం చాలా సంతోషం దీనికి కళాశాల ప్రిన్సిపాల్ సి.నరసింహులు మరియు వైస్ ప్రిన్సిపల్ టీ.వీ. సుబ్బయ్య మరియు పిడి బి. రామిరెడ్డి మరియు పిఈటి డి. సురేంద్ర తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్న మాజీ సీఎం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 31



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేడు పులివెందులలో పర్యటించనున్నారు. పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో ఆయన పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేటి మధ్యాహ్నం పులివెందులకు చేరుకొని స్థానిక పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకుంటారని ఓటు వేసిన అనంతరం సాయంత్రం పులివెందుల నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు.?ఈ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పులివెందులలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. వైయస్ జగన్ వర్యటన నేపథ్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశాయి.

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం
ఎంపీటీసీగా మోహన మురళి

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 31 అక్టోబర్



వెదురు కుప్పం ఎంపీటీసీగా మోహన మురళి టిడిపి తరపున ఎంపీపీ అయ్యేదానికోసం డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు నిలబడుతున్నాడు వెదురుకుప్పం మండలం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేసి మోహన్ మురళి గెలుపు కోసం కూటమి ప్రభుత్వ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ అహర్నిశలు కష్టపడుతూ మురళి గెలుపు కోసం కృషి చేస్తున్నారు

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు.



తిరుపతి కదిలించే వార్త 31 అక్టోబర్

తిరుపతిలో భారతదేశ ఐక్యకర్త, లౌహపురుషుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా తిరువతి లో రంగస్థలి కళాకారులు, చిగోరా ఆధ్యాత్మిక సేవ కేంద్రం సభ్యులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్థానిక చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకతకు ప్రతీక అని, రాజ్యాలను ఏకం చేసి ఒక శక్తివంతమైన భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఉవ ప్రధానిగా హోం శాఖ మంత్రిగా అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేయడంతో పాటు దేశంలో చెలరేగుల అల్లర్లను అణిచివేసి ఉక్కుమనిషిగా పేరుపొందారని కొనియాడారు. ఆయన సేవలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థల చైర్మన్ గుండాల గోపీనాథ్, సలహాదారు జిఎస్ ప్రసాద్, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు, లీలావతి, తులసి రామ్ నాయుడు, పెరియ స్వామి రాంకుమార్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా షేక్ ఇస్మాయిల్ నియామకం



-పార్టీ కోసం చేసిన కృషికి గుర్తింపు
-బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తా
-షేక్ ఇస్మాయిల్

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 31

కమలాపురం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ ఇస్మాయిల్ కు పార్టీలోకీలక బాధ్యత లభిం చింది. ఆయనను వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. పార్టీ పట్ల అచంచలమైన విధేయతతో, అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై అభిమానంతో, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న షేక్ ఇస్మాయిల్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల కమలాపురం ప్రాంత ప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన పట్టుదల, అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధతకు ఈ నియామకం తగిన గుర్తింపు అని పలువురు అభిప్రాయపడుతున్నారు, ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ పార్టీ వట్ల నాకు ఉన్న విధేయతను, పార్టీ కోసం నేను చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది అన్నారు, నాపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు, ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తాను. పార్టీ బలోపేతం కోసం మరింత పట్టుదలతో, అంకితభావంతో పనిచేస్తాను. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు, అదేవిధంగా తన నియామకానికి సహకరించి, తనపై నమ్మకం ఉంచిన కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డికి, కడప జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి, కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్చార్జి నరేన్ రామానుజులరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ, నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు..

ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా
మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు







-జిల్లా వ్యాప్తంగా 2,500 మంది పోలీసులతో పటిష్ట భద్రత
-- సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ
జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 31 అక్టోబర్

తిరుపతి నగరపాలక సంస్థతో పాటు జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో నవంబర్ 1న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఎస్ వి ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలిసి పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ పార్టీలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర ఎన్నికల సామగ్రి పంపిణీ తీరును సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు, రవాణా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఓటర్లు తమ ఓటరు స్లిప్పులో పేర్కొన్న పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 90 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, దివ్యాంగులు, వృద్ధులు, మహిళా ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు క్యూ నిర్వహణకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా సుమారు 2,500 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, ప్రత్యామ్నాయంగా వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో మైక్రో అబ్జర్వర్లను నియమించి ఎన్నికల ప్రక్రియను స్వతంత్రంగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా సంబంధిత మున్సిపల్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేసినట్లు తెలిపారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐ సాంకేతికతతో టీటీడీలో మరింత సమర్థవంతమైన సేవలు





-ఉద్యోగులందరికీ ఏఐపై శిక్షణ పదోన్నతుల కల్పనకు చర్యలు
-పదవీ విరమణ ఉద్యోగులు సుఖనంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలి
-టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర
తిరుపతి రూరల్ కదిలించే వార్త 31 అక్టోబర్

తిరుపతిలో టీటీడీలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులందరికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతపై శిక్షణ అందించనున్నట్లు టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. ఉద్యోగుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు, అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో టీటీడీ ఉద్యోగుల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో శనివారం 29 మంది పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సామూహిక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈవో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఐఐటీ, ఐసీఏఆర్ వంటి ప్రముఖ సంస్థలకు చెందిన నిపుణులతో ఉద్యోగులకు శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. ఏఐ సాంకేతికతను విధుల్లో వినియోగించుకోవడం ద్వారా తక్కువ సమయంలో మరింత సమర్థవంతంగా పనిచేసి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వదవీ విరమణ ఉద్యోగుల అనుభవాలు భావితరాలకు అమూల్యం టీటీడీలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన ఉద్యోగులు తమ సేవా కాలంలో ఎదుర్కొన్న అనుభవాలు, ముఖ్యమైన సంఘటనలు, విధి నిర్వహణలో అనుసరించిన ఉత్తమ పద్ధతులను ప్రస్తుత ఉద్యోగులతో వంచుకోవాలని ఈవో సూచించారు. వారి అనుభవాలు భవిష్యత్తు తరాల ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తాయని, తద్వారా టీటీడీలో సేవల నాణ్యత మరింత పెరుగుతుందని అన్నారు. టీటీడీ అభివృద్ధిలో, భక్తులకు సేవలందించడంలో ఉద్యోగుల కృషి ఎంతో విలువైనదని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సుఖనంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

-29 మంది పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

అనంతరం పదవీ విరమణ పొందిన 29 మంది ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించి, శ్రీవారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించారు.
అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సన్మాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో విద్య, ఆరోగ్యం శ్రీ ప్రభల గోపీనాథ్, అదనపు ఎఫ్ఏ అండ్ సీఏఓ శ్రీ రవి ప్రసాద్, డివ్యూటీ ఈవో శ్రీ ఆనందరాజు, పదవీ విరమణ పొందిన అధికారులు, టీటీడీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టగ్ ఆఫ్ వార్

- అనంతలో పోటాపోటీ
- మేయర్ అభ్యర్థి విషయంలో వైకాపా రమేష్ ఎంపికనే ఈ తీవ్ర పోటీకి కారణమా
- బిజెపికి క్రాస్ ఓటింగ్ భయం
- అన్ని పార్టీల రెబల్స్, మద్దతు వైకాపా మేయర్ అభ్యర్థికే

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

అనంతపురం నగరంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి, వైకాపాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది... ఈ స్థాయిలో వైకాపా పోటీ ఇస్తుందని అధికార కూటమి ఊహించలేదు... మేయర్ ఎన్నికలతో పాటు అన్ని డివిజన్లో కార్పొరేటర్ స్థానాలకు అంచనాలకు మించి నామినేషన్లు దాఖలు అయ్యాయి.... టిడిపి రెబల్స్ కూడా తీవ్రస్థాయిలో పోటీ ఇస్తుండడంతో వది కార్పొరేట్ స్థానాల్లో ముక్కోణపు పోటీ నెలకొని ఉంది...(చివరి నిమిషంలో బిజెపికి మేయర్ స్థానం కేటాయించడంతో వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి వూహాత్మకంగా వ్యవహరించి రమేష్ గౌడ్ ను వైకాపా మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.... అధికార పార్టీ బలాబలాల ముందు వైకాపా కార్పొరేషన్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వగలరా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి... అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మైనార్టీలు, యువతలో ఉన్న చరిష్మా ముందు వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ నిలబడగలడా అనే సందేహాలు వ్యక్తం అయ్యాయి... రమేష్ గౌడ్ కు ఉన్న వ్యక్తిగత చరిష్మా.... అన్ని పార్టీల నాయకులతో ఉన్న సత్సంబంధాలు.... అనంత వెంకట్రామిరెడ్డి రాజకీయ ఎత్తుగడలు కలసి ప్రచారంలో అధికార పార్టీ ప్రచారానికి దీటుగా వైకాపా ఎన్నికల ప్రచారం జరిగింది... బిజెపి రాష్ట్ర నాయకత్వం మొత్తం అనంతపురం నగరంలోనే తిష్ట వేసి రాజకీయ



ఎత్తుగడలు వేసినా ప్రచారంలో వైకాపా ముందు దిగదుడుపుగా మారాయి... రమేష్ గౌడ్ కు విద్యాధికునిగా పేరుంది... దీనికి తోడు సమైక్యాంధ్ర ఉద్యమం తో పాటు బీసీలకు సంబంధించిన అనేక సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాడారు... ఉన్నత సామాజిక వర్గాలవారితో సైతం సత్సంబంధాలు కలిగి ఉండడంతో కొందరు పలుకుబడి కలిగిన ప్రజా సంఘ నాయకులు సైతం రమేష్ గౌడ్ కే మద్దతు ప్రకటించడంతో ప్రచారం ఊపందుకుంది... సౌమ్యుడిగా పేరున్న రమేష్ కావడంతోనే వైకాపా లోని అన్ని వర్గాలు కలిసికట్టుగా ఒక్కతాటిపైకి వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు పాత్రికేయ మిత్రులు బహిరంగంగానే పేర్కొంటున్నారు... దీనికి తోడు అధికార పార్టీ నాయకులు పోలింగ్ రోజున ఏదో చేస్తారని ప్రచారం జరుగుతుండడంతో ఆయనకు ప్రజలలో మరింత సానుభూతి వ్యక్తం అవుతుంది... బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ కు వారి సామాజిక వర్గం నుంచి గట్టి మద్దతు లభించింది... దీనికి తోడు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బిజెపి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా అజేష్ యాదవ్ గెలుపుకు



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ వైకాపాకు గట్టి పోటీ ఇచ్చారు... యాదవ సామాజిక వర్గం వర్సెస్ మిగిలిన బీసీ కులాలుగా మారే అవకాశాలు ఉన్నాయని గ్రహించిన కూటమి మేధావులు వెంటనే ఎన్నికల ప్రచారంలో అజేష్ బాబుగా ప్రచారకరపత్రాల్లో ముద్రించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత కూడా అధికార పార్టీ ప్రలోభాలతో సమానంగా వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ కూడా అప్పులు చేసి మరి అధికార పార్టీకి ఏమాత్రం తీసిపోని విధంగా ఓటర్లకు తాయిలాలు అందజేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి... రెబల్స్ విషయంలో కూటమి నాయకులు తప్పటడుగు వేసినట్లు కనిపిస్తోంది... టిడిపికి చెందిన దాదాపు పదిమంది కార్పొరేటర్ రెబల్ అభ్యర్థులు ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపుతుండడంతో ఆ ఎఫెక్ట్ బిజెపి పై వడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు... వారు అంతర్గతంగా వైకాపాకు మద్దతిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

పొన్నూరులో పార్శిల్లపై ఎక్సైజ్ అధికారులు తనిఖీలు.

పొన్నూరు,అక్టోబర్ 31 (కదిలించే వార్త)





పొన్నూరులో పార్శిల్లపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు. అనుమానాస్పద పార్శిళ్లు గుర్తించలేదు. పొన్నూరు మండలం,స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, మాదకద్రవ్యాల రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పొన్నూరు ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. శనివారం పొన్నూరు వట్టణంలోని నవతా ట్రాన్స్‌పోర్ట్, ఎస్ఆర్ఎంటీ కార్యాలయం, ఏపీఎస్ఆర్టీసీ కార్గో కార్యాలయాల్లో పార్శిళ్లను పరిశీలించారు. ఎన్‌డీపీఎల్ (అక్రమ మద్యం) ఎన్‌డీపీఎస్ (మాదకద్రవ్యాల నిరోధక చట్టం)కు సంబంధించిన అనుమానాస్పద పార్శిళ్ల కోసం తనిఖీలు చేపట్టగా, ఎలాంటి అనుమానాస్పద పార్శిళ్లు గుర్తించలేదని అధికారులు తెలిపారు.గోవా, యానాం, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చే పార్శిళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పార్శిళ్లు కనిపిస్తే వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని సంబంధిత పార్సిల్ కార్యాలయాల సిబ్బందికి సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు తనిఖీలు కొనసాగిస్తామని పొన్నూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎం. రమేష్ తెలిపారు.

రాప్తాడు ఘటనపై తక్షణమే స్పందించిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్













-గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు..

-గోపికను బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలింపు

-బాధిత విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష.. కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ఉమ్మడి అనంతపురం జిల్లా, కదిలించే వార్త, వైద్యం, అక్టోబర్ 31:

అనంతపురం జిల్లా రాప్తాడులోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులపై జరిగిన అమానుష దాడి ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. పాఠశాల తరగతి గదిలోనే విద్యార్థినులపై రంవంతో దాడి చేయడం అత్యంత దారుణమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

-ఆస్పత్రికి వెళ్లి విద్యార్థినులకు పరామర్శ...

రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు గోపిక, లక్ష్మిలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఇరువురి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిలో చోటుచేసుకుంటున్న మార్పులపై వైద్యులతో సమీక్షించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. బాధిత విద్యార్థినుల ప్రాణాలను కాపాడేందుకు, వారికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గాయపడిన ఇరువురు విద్యార్థినులు త్వరగా కోలుకునేలా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని, వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

-గోపికకు మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక చర్యలు...

విద్యార్థిని గోపిక ఆరోగ్య వరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆమెకు మరింత మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణ చర్యలు చేపట్టారు. గోపికను అనంతపురం నుంచి బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయించారు. ఆమెను సురక్షితంగా, సాధ్యమైనంత వేగంగా బెంగళూరుకు చేర్చేందుకు ప్రత్యేక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకున్నారు. అలాగే, బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రి యాజమాన్యంతో మంత్రి మాట్లాడి గోపికకు అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక చికిత్స అందించేలా ఏర్పాట్లు చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆమెకు అందుబాటులో ఉన్న అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

-బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది...

తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించే విషయంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.



-నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి...

పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులపై ఇలాంటి దాడికి పాల్పడటం అత్యంత అమానుషమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విద్యార్థినులపై దాడికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత విద్యార్థినుల ప్రాణాలను కాపాడేందుకు, వారికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గాయపడిన ఇరువురు విద్యార్థినులు త్వరగా కోలుకునేలా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని, వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కొత్త నాయకంపల్లి లో ఘనంగా అయ్యప్ప పడిపూజా









గండేపల్లి అక్టోబర్ 31 (కదిలించే వార్త):

దూకొత్త నాయకపల్లి గ్రామంలో శివాలయం వద్ద అయ్యప్ప పడిపూజా కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 900 మంది స్వాములు అయ్యప్పపూజ లో పాల్గొనడం జరిగింది. నాయకంపల్లి పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప పడిపూజను ఉత్సాహంగా తిలికించారు. ఈ సందర్భంగా అయ్యప్ప శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరంచుకోంది. ఈ కార్యక్రమం కొత్త నాయకంపల్లి గ్రామ ప్రజలు ఆర్థిక సాయంతో దిగ్విజయంగానిర్వహించడం జరిగినది. ఈ పడిపూజకి చుట్టుపక్కల 15 గ్రామాల నుంచి స్వాములు హాజరై పూజలో పాల్గొనడం జరిగింది.పడిపూజకు విచ్చేసిన స్వాములందిరికి భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.వడిపూజా నిర్వహించిన కమిటీని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆశీర్వదించారు.

రాజకీయాల్లో జగన్ ఓ శకుని.. శిఖండిలా తెరవెనుక రాజకీయాలు!?

-ఎన్నికల్లో అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

-మరో 24 గంటల్లో వైకాపాను భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధం

-కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టడం ఖాయం

-ఓటమిని జీర్ణించుకోలేక వ్యక్తిగత ప్రతిష్ఠపై జగన్ దాడి

-మరోసారి భూస్థాపితమే జగన్!

-మేనమామగా కూడా పనికిరాని నీకు నీతులు మాట్లాడే హక్కు ఉందా?

-వైశ్యులను రాజకీయ పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు

-ఆర్థిక నేరగాడు, ఉగ్రవాది జగన్.. ప్రత్యర్థులపై డబ్బు ఆరోపణలా?

-మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజం

-ఉమ్మడి అనంతపురం జిల్లా, కదిలించే వార్త, అక్టోబర్ 31:--

మరో 24 గంటల్లో పురపాలక ఎన్నికల ద్వారా వైకాపాను భూస్థాపితం చేసి, కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు విశాఖ నుంచి అనంతపురం వరకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎదురయ్యే పరాజయాన్ని జీర్ణించుకోలేక జగన్ రాజకీయాల్లో శకుని పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సొంత సోదరి కుమార్తె వివాహానికి ఆమె ఇంటినే ఇచ్చేందుకు కూడా అంగీకరించని వ్యక్తి, రాజకీయాల్లో మాత్రం శకునిలా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సొంత ప్రసార మాధ్యమాల ద్వారా వాస్తవాలను వక్రీకరిస్తూ వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేయడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనమని దుయ్యబట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక వ్యక్తుల పేర్లతో తప్పుడు ప్రచారాలు చేయించడం, ఆడియోలోని సారాంశాన్ని వక్రీకరించి రాజకీయ గందరగోళం సృష్టించడం జగన్‌కు అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. ధర్మవరంలో రెండేళ్ల కిందట కలవల రాము స్థల వివాదంలో న్యాయం చేయాలని కోరుతూ మాట్లాడిన అంశాలను వక్రీకరించి, తాను బెదిరించినట్లు ఇప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వాస్తవాలను వక్రీకరించి రాజకీయాలకు ముడిపెట్టడం ద్వారా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు.

-శిఖండిలా తెరవెనుక ఉండి తప్పుడు ప్రచారాలు...

తాను ఇటీవల అనంతపురంలో ఉద్యోగులతో మాట్లాడుతూ వారి సమస్యల పరిష్కారానికి అనుకూలంగా స్పందిస్తే, బెదిరించినట్లు జగన్ సొంత మీడియా ద్వారా ప్రచారం చేయించారని మంత్రి గుర్తు చేశారు. అయితే స్వయంగా ఆనాటి ఉద్యోగులే ఆ ప్రచారాన్ని ఖండించారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా శిఖండిలా తెరవెనుక ఉండి తన మీడియా ద్వారా వ్యక్తులపై బురదజల్లడం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలపై మాట్లాడిన అంశాలను కూడా వక్రీకరించడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ గారూ.. రాజకీయ విమర్శలు చేయాలంటే ప్రజల ముందుకు వచ్చి మాట్లాడండి. మీ హయాంలో ప్రజలకు ఏం చేశారు? ఏయే హామీలు అమలు చేశారు? రాష్ట్రానికి ఏం మేలు చేశారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పండి. అంతేకానీ వ్యక్తిగత వివాదాలను రాజకీయాలకు ముడిపెట్టి, వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని మంత్రి ప్రశ్నించారు.

-వైశ్యులను రాజకీయ పావులుగా వాడుకోవడం సిగ్గుచేటు...

వైశ్యుల పేర్లను రాజకీయ వివాదాల్లోకి లాగి వారి ఓట్లను పొందాలని చూడటం రాజకీయ రాక్షస క్రీడ అని సత్యకుమార్ యాదవ్ దుయ్యబట్టారు. విజయవాడలో చేనేత కార్మికుడిని కిడ్నాప్ చేసి కొట్టిన ఘటనపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సొంత జిల్లాలోని ప్రొద్దుటూరులో చేనేత కార్మికుడిని హత్య చేసింది ఎవరో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పకుండా ఇప్పుడు కులాల పేరుతో సమాజంలో చిలికలు తెచ్చే ప్రయత్నం చేయడం ఏమిటని నిలదీశారు. వైశ్యులు రాజకీయ పార్టీల చేతిలో పావులు కాదని, తమకు నచ్చిన నాయకుడిని, పార్టీని స్వేచ్ఛగా ఎంచుకునే హక్కు వారికుందని స్పష్టం చేశారు. వైశ్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి తమ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. విజయవాడతో పాటు అనంతపురంలోనూ వైశ్య వర్గం నుంచి తమకు విశేష మద్దతు ఉందని, ఆయా ప్రాంతాల్లో సుమారు 90 శాతం మంది వైశ్య ఓటర్లు తమకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం కూడా వైశ్య వర్గ ప్రతినిధులు తమ మద్దతును స్పష్టంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వైశ్యుల సామాజిక సేవ, వ్యాపార రంగంలో వారి పాత్ర, సమాజ అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాంటి వర్గాన్ని రాజకీయ వివాదాల్లోకి లాగి, కులాల మధ్య అపోహలు సృష్టించి ఓట్లు పొందాలనుకోవడం జగన్ మానుకోవాలని హితవు పలికారు.

-మేనమామగా కూడా బాధ్యత నిర్వర్తించలేని నీకు నీతులెందుకు?...

ఇతరులకు నీతులు చెప్పే ముందు జగన్ తన కుటుంబ సంబంధాల విషయంలో అనుసరించిన వైఖరిపై వచ్చిన విమర్శలకు సమాధానం చెప్పాలని మంత్రి అన్నారు. సొంత తల్లి, సోదరి విషయంలో వ్యవహరించిన తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతోందని, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఇతరుల వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రచారాలకు దిగడం తగదన్నారు. సొంత మేనమామగా కూడా బాధ్యతలు నిర్వర్తించలేని వ్యక్తికి ఇతరులకు నీతులు చెప్పే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో దళితుడు డాక్టర్ సుధాకర్ ఘటన, డోర్ డెలివరీ హత్యలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్ల రూపాయలు ఆర్జించిన జగన్, తాను అధికారంలో ఉన్నప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించారని మంత్రి ఆరోపించారు. ఆర్థిక నేరగాడిగా, ఉగ్రవాదిగా వ్యవహరించిన జగన్ ఇప్పుడు ఎన్నికల్లో ప్రత్యర్థులు డబ్బు ఖర్చు పెట్టబోతున్నారని ప్రచారం చేయడం అవివేకమని మండిపడ్డారు. తెరవెనుక శకునిలా రాజకీయ కుట్రలు చేస్తూ, శిఖండిలా ఇతరుల వెనుక దాక్కొని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.



-ఎన్నికల్లో అక్రమాలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం...

పురపాలక ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. తాను ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు, జగన్ ప్రచారం చేస్తున్నట్లు అక్రమాల గురించి నిరూపిస్తే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఎన్నికల ప్రక్రియపై అనవసరంగా అనుమానాలు సృష్టించవద్దని అన్నారు.

-మరోసారి వైకాపాకు భూస్థాపితమే!...

జగన్ గారూ.. రాజకీయాల్లో శకునిలా కుట్రలు, కుతంత్రాలు చేయడం మానుకోండి. ప్రజా సమస్యలపై మాట్లాడండి. మీ పాలనలో జరిగిన తప్పిదాలపై సమాధానం చెప్పండి. కులమతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు, వ్యక్తిగత ఆరోపణలు, వాస్తవాలను వక్రీకరించే ప్రచారాలు ప్రజాస్వామ్యానికి మేలు చేయవని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, మరో 24 గంటల్లో పురపాలక ఎన్నికల్లో వైకాపాను భూస్థాపితం చేసి, కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టడం ద్వారా తమ తీర్పు ఏమిటో స్పష్టం చేయనున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

మల్లేపల్లిలో వైసీపీ ఎన్నికల ప్రచారం



గండేపల్లి అక్టోబర్ 31 (కదిలించే వార్త):

జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. గండేపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి గొరైల భవాని శివకు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పడాల సత్యవతి, జడ్పీటీసీ అభ్యర్థి గొరైల భవాని శివ, మల్లేపల్లి ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొని ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.ముఖ్యంగా బియ్యం ధరల పెరుగుదల సామాన్యులపై ప్రభావం చూపుతోందని, గతంలో నన్నబియ్యం ధర సుమారు రూ. 1,200 ఉండగా ప్రస్తుతం రూ.2,400కు పైగా చేరిందని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలతో కుటుంబాలను నడపడం కష్టంగా మారుతోందని అన్నారు.ప్రజా సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని వారు మల్లేపల్లి ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థులు బలిరెడ్డి శ్రీను, కర్రి శివకృష్ణ,యర్ర రామకృష్ణ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జగ్గంపేట మండలంలో జోరుగా వైయస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం





జగ్గంపేట, అక్టోబర్ 31 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలంలో నవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని పుట్టించింది.ఇందులో భాగంగా శనివారం మండలంలో వైయస్సార్‌సీపీ నాయకులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు.మండలంలోని మల్లిశాల ఎంపీటీసీ-2 అభ్యర్థి కుప్పుల నాగు సూర్యకుమారి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రచారం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వైయస్సార్‌సీపీ అభ్యర్థి రావుల గణేష్ రాజా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతీ ఇంటకీ తిరిగి, ప్రజలను నేరుగా కలుసుకుంటూ వైయస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పాత నేరస్తులను బైండ్ ఓవర్ చేసిన ఎక్సైజ్ పోలీసులు. తెనాలి,

అక్టోబర్ 31 (కదిలించే వార్త)

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో తెనాలి ప్రో హిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి నయనతార ఆదేశాల మేరకు తెనాలి పట్టణంలోని నందుల పేటకు చెందిన రావి సత్యనారాయణ, చినరావూరుకు చెందిన కుంభ రవితేజ, తెనాలి రూరల్ కాజీపేటకు చెందిన పాలపర్తి సుబ్బారావు లను తెనాలి తహసిల్దార్ మరియు మండల మ్యాజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేయడం జరిగిందని తెనాలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ బి నయనతార తెలియజేశారు.



ఉప్పలపాడులో జోరుగా కూటమి అభ్యర్థుల ప్రచారం



గండేపల్లి అక్టోబర్ 31 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో కూటమి అభ్యర్థులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన ఎంపీటీసీ అభ్యర్థి మెడిబోయిన శివరామకృష్ణ, జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్నిలక్ష్మిలకు మద్దతుగా జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులు ప్రజలను కలుసుకుని తమకు మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడబాల సత్యనారాయణ, మెడిబోయిన శ్రీనుతో పాటు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

జగ్గంపేట సి హెచ్ సి లో పిడియాట్రిక్ సేవలు




-చిన్నారుల వైద్యం సి.హెచ్.సి లో లభ్యం

జగ్గంపేట,అక్టోబర్ 31 (కదిలించే వార్త) :

చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులకు శుభవార్త. జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ)లో పిడియాట్రిక్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రణీత్ తెలిపారు. చిన్నారులకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల సేవలను ఆసుపత్రిలో పొందవచ్చని వెల్లడించారు. జగ్గంపేట తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చిన్నపిల్లల వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించాలని కోరారు. జగ్గంపేట పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ప్రణీత్ విజ్ఞప్తి చేశారు.

మీ అమూల్యమైన ఓటుతో నన్ను ఆశీర్వదించండి..!



● మన అనంతపురం నగరం అభివృద్ధి కోసం... ప్రజల సంక్షేమం కోసం

మీ ముందుకు వస్తున్నాను. మీ ఆదరణే నా బలం...

ఆశీర్వాదమే నా విజయం!

● వైయస్సార్సీపి మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

ప్రజాసేవే నా లక్ష్యం... మీ సమస్యల పరిష్కారమే నా బాధ్యత! మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మన అనంతపురం నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మాటిస్తున్నాను. 3వ నంబర్‌లో ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఫ్యాన్ గుర్తుకే మన ఓటు..!

అభివృద్ధి, సంక్షేమ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు











-ఇదే లక్ష్యంతో రెండున్నరేళ్ల పాలన సాగింది

-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-కనగానపల్లి మండలంలోని 3గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు

-అన్ని పార్టీల నాయకులు కలసి రండి గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

-సనపలో జరిగిన ప్రచారంలో పాల్గొన్న ఎంపీ పార్థసారథి

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ప్రగతి లక్ష్యంగా రెండున్నరేళ్ల కూటమి పాలన సాగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం సందడిగా సాగింది. ఎమ్మెల్యే సునీతతో పాటు టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. కనగానపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి సాకే పోతలయ్య, మామిళ్లపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బట్టా అనిత, దాదులూరు ఎంపీటీసీ అభ్యర్థి తలారి శ్రావణి, తూముచర్ల ఎంపీటీసీ అభ్యర్థి యాతం పోతలయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో కూడా సునీత ప్రచారం సాగింది. ఆత్మకూరు జడ్పీటీసీ అభ్యర్థి బండి భారతి, స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి పోతలయ్యకు మద్దతుగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి అప్పటికే అక్కడ ప్రచారం నిర్వహిస్తుండగా ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రోడ్ షో నిర్వహించారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కనగానపల్లి మండలంలో గత రెండేళ్లలో జరిగిన రూ.80 కోట్లకు పైగా అభివృద్ధి పనులను వివరించారు. మండలంలో రూ. 32 కోట్లతో సిసి, తారు రోడ్లు, రూ. 80 లక్షలతో 3 హెల్త్ క్లినిక్‌లు, రూ. 2.60 కోట్లతో కేజీబీవీ జూనియర్ కాలేజీ అప్‌గ్రేడేషన్, తాగునీటి జూజూ వధకం నిర్వహణకు రూ. 1.20 కోట్లు వెచ్చించామన్నారు. ముఖ్యంగా దాదులూరులో రూ. 10 కోట్లతో నూతన ఇండస్ట్రియల్ పార్క్, ముత్తవకుంట్ల సబ్‌స్టేషన్ కోసం రూ. 3.30 కోట్లు, కనకదాస కళ్యాణమండపానికి రూ. 60 లక్షలు, మరియు రెడ్డివారికుంట చెరువు మరమ్మతులకు రూ. 90 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేసిన ఈ రికార్డు స్థాయి ప్రగతిని చూసి ఓటేయాలని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసిపికి ఈ స్థానిక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలంతా కలిసి గెట్టి బుద్ధి చెప్పాలని పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి పిలుపునిచ్చారు. అంతేకాకుండా అభివృద్ధి సంక్షేమం విషయంలో కక్షలు కార్పన్యాలకు వెళ్లకుండా అన్ని పార్టీల నాయకులు కలసి రావాలని, మన గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న చావడి భవనానికి నిధులు కేటాయించి నూతన భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

పేనుప్పు సైనికులతో దద్దరిల్లిన శెట్టూరు















-భారీ జనసందోహంతో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షో చేపట్టిన ఎమ్మెల్యే అమిలినేని

-అడుగడుగున పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

- వైసీపీ పార్టీ కాదు నిజంగానే గొడ్డలి పార్టీ..ఎమ్మెల్యే అమిలినేని

- బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు అభివృద్ధికి సహకరించండి

- కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి, ఎంపీటీసీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి..

- మాదిగలు, మాలలు అందరూ అంబెడ్కర్ అడుగు జాడల్లో నడిచేవాళ్ళమే చిచ్చు పెట్టే వారి మాటలు వినకండి

- ప్రజలకు సేవ చేసే కలిగించిన మీ అందరికి ధన్యవాదాలు

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

ప్రజల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు సృష్టించడమే వైసీపీ పార్టీ నినాదమని అలాంటి వైసీపీ పార్టీకి గొడ్డలి పార్టీ పేరే కరెక్టని, శెట్టూరులో కూడా వైసీపీ పార్టీ మాదిగలు, మాలలు అంటూ చిచ్చులు పెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తోందని ఎట్టి పరిస్థితుల్లో కూడా అలాంటివి నమ్మి గొడ్డలి పార్టీకి ఓటు వేయొద్దని తప్పకుండా కూటమి జడ్పీటీసీ అభ్యర్థి ఉరాల రాజేశ్వరి, 12 మంది ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు..నేడు శెట్టూరు మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచార రోడ్ షోకు పోటెత్తిన పనుపు సైనికులు అడుగడుగున పూలవర్షం కురిపించగా భారీ జనసందోహం మధ్య రోడ్ షో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వైసీపీ పార్టీలోని నాయకులు ఆరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని, తిరిగి అలాంటి వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని ప్రజలు గమనించి ఓటు వేయాలని, ఇప్పటికి ప్రధాని నరేంద్ర మోడీ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అన్నదాత సుఖీభవ నగదు రైతుల ఖాతాల్లోకి జమచేయడం జరిగిందని, రైతులను ఎప్పటికప్పుడు ఆదుకునే నాయకుడు చంద్రబాబు నాయుడు గారని, 2018లో నాడు టీడీపీ ప్రభుత్వంలో భూమిపూజ చేసి పనులు మొదలు పెడితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక కనీసం రైతులకు భూమి పరిహారం చెల్లించకుండా ఒక గంప మట్టి కూడా తీయలేదని, కేవలం ఇక్కడ ఉన్న మంత్రి మాటలు చెప్పి దోచుకుని వెళ్లిందన్నారు..గతంలో శెట్టూరు మండల కేంద్రంలో ముస్లింలకు కేటాయించిన స్థలంలో సచివాలయం నిర్మాణం చేపట్టిందని అది కూడా నాశిరకంగా ఎప్పుడు కూలిపోతుందో తెలియదని తప్పకుండా ముస్లిం సోదరులకు ఆర్డీఓ గారితో ఎన్నికల తరువాత మాట్లాడి న్యాయం చేస్తానని, ఇక యాటకల్లు గ్రామంలో వాల్మీకి కళ్యాణమంటపం నిర్మాణం ఆగిపోతే మా స్వంత నిధులు 15 లక్షల రూపాయలు, ఎంపీ నిధులు 25 లక్షల రూపాయలు అందించి పూర్తి చేశామని, ఇక మన కళ్యాణదుర్గం గడ్డపైకి కృష్ణా జలాలు తీసుకురావడానికి మా సంస్థ దాదాపు 9 నుంచి 10 కోట్లు ఖర్చు చేసి నీళ్లను తట?యువసుకువచ్చామని, 2028 నాటికి నియోజకవర్గంలోని 140 చెరువులకు నీటితో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతం కూడా మరో కోనసీమలాగా తయారు అవుతుందన్నారు. మా గ్రామంలో మాదిగలతో మాకు మన్నీబీ సంబంధాలు ఉన్నాయని మేము ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉంటామని, అంబెడ్కర్ సాక్షిగా మాటిస్తున్నానని జనవరిలో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసి 6 నెలల్లో పూర్తి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఏఒక్కరి మాటలు వినకుండా జడ్పీటీసీ అభ్యర్థి, ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు..



ఎన్నికల వేళ అభ్యర్థులకు కీలక సూచనలు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి కీలక సూచనలు

-బూత్ ఏజెంట్ల నియామకం, తదితర అంశాలపై దిశా నిర్దేశం
-తెల్లవారుజామున 5 గంటలకే బూత్ ల వద్దకు చేరుకోవాలని సూచన

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

ఆదివారం జరగనున్న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో, 62 డివిజన్ల అభ్యర్థులు మరియు మేయర్ అభ్యర్థితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కీలక సూచనలు చేశారు. వారితో ప్రత్యేకంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యర్థులందరూ రాత్రికి లోపే తమ డివిజన్ల పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను వంద శాతం పూర్తి చేసుకోవాలని, తమ వరిధిలోని =, ూ=ా మరియు ఎన్నికల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే భవిష్యత్తు కౌంటింగ్ ఏర్పాట్ల కోసం కౌంటింగ్ ఏజెంట్లను కూడా ముందే సిద్ధం చేసుకొని అధికారిక అనుమతులు పొందేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిబంధనల ప్రకారం ఒక ప్రధాన ఏజెంట్, ఇద్దరు రిలీఫ్ ఏజెంట్లను నియమించుకోవాలని, అభ్యర్థులు తమ బూత్ ఏజెంట్లకు పోలింగ్ విధానం, ఓటర్ల గుర్తింపు పరిశీలన, మాక్ పోలింగ్, ఓటింగ్ శాతం నమోదు మరియు పోలింగ్ ముగింపు ప్రక్రియలపై పూర్తి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఆదివారం తెల్లవారుజామున 5:30 గంటలకే బూత్ ఏజెంట్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, పోలింగ్ ప్రారంభానికి ముందు నిర్వహించే మాక్ పోలింగ్‌ను తప్పనిసరిగా నిశితంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఓటింగ్ సమయంలో ఓటర్ల గుర్తింపు ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే జరుగుతుందో లేదో గమనిస్తూ, అభ్యర్థులు తమ బూత్ ఏజెంట్లతో ఫోన్ ద్వారా నిరంతర సమన్వయంలో ఉండాలని సూచించారు. బూత్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లేటప్పుడు అభ్యర్థి సంతకంతో కూడిన నియామక పత్రం తీసుకెళ్లి ప్రిసైడింగ్ ఆఫీసర్ సమక్షంలో డిక్లరేషన్‌పై సంతకం చేసి అనుమతి పొందాకే బూత్‌లోకి



ప్రవేశించాలన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినా వెంటనే సంబంధిత ప్రిసైడింగ్ ఆఫీసర్, ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి. తెనాలి,

అక్టోబర్ 31 (కదిలించే వార్త)

మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి తెనాలి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికను రూపొందించి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అని అన్నారు. బ్యాంకుల జాతీయకరణ, సీలింగ్ భూమి చట్టాన్ని తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీ మైనార్టీల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఇందిరా గాంధీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తొలుత ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులర్పించారు.



పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష. తెనాలి,

అక్టోబర్ 31 (కదిలించే వార్తతెనాలి

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు ప్రధాన నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష?.స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపిన మైనర్ బాలిక అదృశ్యం, అపహరణ మరియు లైంగిక దాడి కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ నేరానికి పాల్పడిన నిందితులకు న్యాయస్థానం కఠిన శిక్షలు ఖరారు చేసింది.?కోర్టు తీర్పు వివరాలు?ప్రధాన నిందితుడు (శ్రీనుబాబు అలియాస్ సిద్దు) 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష రూ50,000 జరిమానా రెండవ నిందితురాలు (దుర్గ) కు 3 ఏళ్ల జైలు శిక్ష రూ 2,000 జరిమానా బాధితురాలికి పరిహారం.తీవ్రంగా నష్టపోయిన బాధిత బాలికకు రూ 5 లక్షల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది.మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి చట్టం ముందు తీవ్రమైన శిక్షలు తప్పవని ఈ తీర్పు ద్వారా కోర్టు స్పష్టం చేసింది.



మోడల్ పరీక్ష విజయవంతంగా నిర్వహించబడింది













కడప, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (IAL), ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో, శ్రీమతి బసవ రామ తారకం మెమోరియల్ లా కళాశాల, కడప సహకారంతో అరోరా జ్యుడీషియల్ అకాడమీ, హైదరాబాద్, మన్‌సూర్ లా అకాడమీ భాగస్వామ్యంతో 31-10-2026 (శనివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు AIBE మోడల్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు: శ్రీ షేక్ మహమ్మద్ ఇస్మాయిల్, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి శ్రీ షేక్ జహీరుద్దీన్, ప్రిన్సిపాల్, శ్రీమతి బసవ రామ తారకం మెమోరియల్ లా కళాశాల, కడప శ్రీ షేక్ మన్‌సూర్,, వ్యవస్థాపకులు, మన్‌సూర్ లా అకాడమీ, శ్రీ కె. రామకొండయ్య, అడ్వకేట్, కడప ం IAL రాష్ట్ర నాయకులు, శ్రీ విజయమారుతి రెడ్డి, అడ్వకేట్, కడప, ూ=ా రాష్ట్ర నాయకులు, జిల్లా ముఖ్య కార్యదర్శి, వీరంతా ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి, పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులకు విలువైన సూచనలు, ప్రోత్సాహకరమైన సందేశాలు, పరీక్షా వ్యూహాలు మరియు విజయానికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ఈ మోడల్ పరీక్ష యొక్క ప్రధాన ఉద్దేశ్యం అభ్యర్థులకు పరీక్ష విధానంపై అవగాహన కల్పించడం, పరీక్షా నమూనాను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని కల్పించడం, అలాగే వారి సన్నద్ధత స్థాయిని స్వయంగా అంచనా వేసుకునే వేదికను అందించడం. ఈ పరీక్ష ద్వారా అభ్యర్థులు తమ బలహీనతలను గుర్తించి, సమయ నిర్వహణ మరియు ప్రశ్నలకు సమర్థవంతంగా సమాధానాలు రాయగల నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం పొందారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. పాల్గొన్న అభ్యర్థులు ఈ మోడల్ పరీక్ష తమ సన్నద్ధతకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడి నిర్వాహకులను అభినందించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ూ=ా) యువ న్యాయవాదులు మరియు న్యాయ విద్యార్థులలో న్యాయ విజ్ఞానాన్ని, వృత్తి నైపుణ్యాన్ని మరియు నిరంతర అభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి న్యాయ వృత్తి అభివృద్ధికి తన వంతు కృషిని కొనసాగిస్తుంది. జ్ఞానవంతమైన, ఇట్లు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (IAL) వైఎస్ఆర్ కడప జిల్లా కమిటీ

22 ఏళ్ల ప్రజాసేవా ప్రయాణం... ప్రజల కోసం నిరంతర పోరాటం!



-పదవి ఉన్నా లేకపోయినా... ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యంగా గత 22 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలతో పేదలకు, నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడు బీసీ రమేష్ గౌడ్
-వైయస్సార్సీపి మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతూ... ప్రజల సమస్యలు, ఫిర్యాదులపై స్పందిస్తూ... కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు అండగా నిలిచి తన సేవా దృక్పథాన్ని చాటుకున్న నాయకత్వం ఆయనది. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత... పేదలకు సహాయం చేయాలనే తపన... ప్రజల సమస్యలపై స్పందించే గుణం మరింత మందికి ఉపయోగపడాలంటే ఆయనకు మన మద్దతు అవసరం.

-ఇలాంటి సేవా మనస్తత్వం ఉన్న నాయకుడికి మనం అండగా నిలుద్దాం.

అనంతపురం మేయర్ ఎన్నికల్లో బీసీ రమేష్ గౌడ్ కి మన విలువైన ఓటు వేసి గెలిపిద్దాం. ఆయన ప్రజాసేవా ప్రయాణంలో భాగస్వాములమవుదాం. మన ఓటు -- రమేష్ గౌడ్ కి! మన మద్దతు -- ప్రజాసేవకు!

ఆ ఉన్మాదిని వదిలే ప్రసక్తే లేదు.. పరిటాల సునీత

-రాప్తాడు ఘటనలో గాయపడిన విద్యార్థినిలను ఫోన్లో పరామర్శించిన చంద్రబాబు
-విద్యార్థి తల్లిదండ్రులను ఓదార్చిన సునీత, మెరుగైన చికిత్స అందించాలని సూచన
-బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్న సునీత





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి తనను ఎంతో కలచి వేసిందని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ ఘటనపై సమాచారం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న ఆమె, చికిత్స పొందుతున్న గోపికను చూశారు. అలాగే ఈ దాడిలో గాయపడిన మరో విద్యార్థిని, షాక్ గురైన మరో విద్యార్థిని పరామర్శించారు. గోపిక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులతో మాట్లాడడంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారిచే ఫోన్లో వారిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి సంఘటన జరగడం.. అందునా అంత దారుణంగా దాడి చేయడం కలిచి వేసిందన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ తీవ్రంగా స్పందించారన్నారు. ముగ్గురు నేతలూ నేరుగా ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలను ఆరా తీశారని.. తీవ్ర ఆవేదనకు గురైన తల్లిదండ్రులతో ఫోన్ లో మాట్లాడారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని గట్టి భరోసా ఇచ్చారు. నిందితుడు ఎంతటి వాడైనా సరే, చట్టం ముందు కఠినంగా శిక్షిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ యాక్షన్ అత్యంత వేగంగా, కఠినంగా ఉంటుందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. విద్యార్థుల రక్షణ కోసం ఇకపై ప్రతి పాఠశాల ప్రాంగణంలో భద్రతా నియమాలను కఠినతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యంతో పాటు, ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను త్వరితగతిన అందిస్తామన్నారు. నియోజకవర్గంలో మహిళలు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

నరకప్రయాణానికి సెలవ్.. నూతన రోడ్డు నిర్మాణం పూర్తి

-ఎన్నో ఏళ్ల కల..ఎంతో మంది ప్రజాప్రతినిధులకు మొర..పట్టించుకోని పాలకులు..ఎమ్మెల్యే అమిలినేని చొరవతో పూర్తి

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :



గ్రామం పుట్టిన నాటి నుంచి రోడ్డుకు నోచుకోని గ్రామం మంగళకుంట..అలాంటి గ్రామానికి తారు రోడ్డు వేయించమని గత పాలకులకు ఎన్నో సార్లు గ్రామ ప్రజలు మొర పెట్టుకున్నా పట్టించుకునే నాధులే లేకుండా పోయారు..దీంతో ఆ గ్రామ ప్రజలు అదే మట్టి దారిలో గుంతలమయమైన నరక ప్రయాణాన్ని ఇన్ని రోజులు అనుభవించారు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి విన్నవించడంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో చెప్పిన విధంగానే నూతిమడుగు ప్రధాన రహదారి నుంచి 1.9 కిలోమీటర్ల తారు రోడ్డు 1.16 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం జరిగింది..దీంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా చెప్పిన వెంటనే రోడ్డు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు..

పెనుకొండ పరిటాల డిగ్రీ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పెనుకొండ, కదిలించే వార్త, అక్టోబర్ 31:

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని వరిటాల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని (డిస్ట్రిబ్యూషన్ సెంటర్) జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈపోలింగ్ ప్రక్రియకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామగ్రిని భద్రపరచడం, నిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో భద్రతా చర్యలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు, కౌంటింగ్ లేదా వంపిణీ సమయంలో అనుసరించాల్సిన ప్రణాళికలపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్,పెనుకొండ తహసీల్దార్ స్వాతి, స్థానిక రెవెన్యూ, ఎన్నికల విభాగం అధికారులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం..

- వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు..
-అనంతపురం నగరపాలక సంస్థ, తాడిపత్రి, రాయదుర్గం, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలలో -మొత్తం 262 వార్డులు, 689 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి..
-గర పాలక సంస్థ, 5 మున్సిపాలిటీలలో 5,67,829 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 2,75,845, -మహిళలు 2,91,863, ఇతరులు 121 మంది ఉన్నారు..
-ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోండి..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 31 :





నవంబర్ 1వ తేదీన నిర్వహించే మున్సిపల్ (అర్బన్ లోకల్ బాడీ) ఎన్నికలకు సర్వం సిద్ధం చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. మున్సిపల్ ఎన్నికలు – 2026 పోలింగ్ తేదీ : 01.11.2026. పోలింగ్ సమయం : ఉదయం 07 గంటల నుంచి సాయంత్రం 05 గంటల వరకు.పోలింగ్ స్టేషన్లు మరియు ఓటర్ల వివరాలు మున్సిపల్ ఎన్నికలు – 2026కు సంబంధించి అనంతపురం నగరపాలక సంస్థ, తాడిపత్రి, రాయదుర్గం, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలలో మొత్తం 262 వార్డులు, 689 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. నగర పాలక సంస్థ, 5 మున్సిపాలిటీలలో 5,67,829 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 2,75,845, మహిళలు 2,91,863, ఇతరులు 121 మంది ఉన్నారు. జిల్లాలో నగర పాలక సంస్థ, మున్సిపాలిటీల వారీగా పోలింగ్ స్టేషన్లు మరియు ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగర పాలక సంస్థ : 62 వార్డులు ఉన్నాయి. 245 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 2,37,007 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1,15,954 మంది, మహిళలు 1,21,031 మంది, ఇతరులు 22 మంది ఉన్నారు. తాడిపత్రి : 48 వార్డులు ఉన్నాయి. 96 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 87,641 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 42,736 మంది, మహిళలు 44,890 మంది, ఇతరులు 17 మంది ఉన్నారు. రాయదుర్గం : 40 వార్డులు ఉన్నాయి. 80 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 53,696 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 25,852 మంది, మహిళలు 27,827 మంది, ఇతరులు 17 మంది ఉన్నారు. గుంతకల్లు : 48 వార్డులు ఉన్నాయి. 144 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 1,13,855 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 54,756 మంది, మహిళలు 59,046 మంది, ఇతరులు 53 మంది ఉన్నారు. వార్డులు ఉన్నాయి. 62 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 39,008 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 18,950 మంది, మహిళలు 20,046 మంది, ఇతరులు 12 మంది ఉన్నారు కళ్యాణదుర్గం : 32 వార్డులు ఉన్నాయి. 62 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 36,622 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 17,597 మంది, మహిళలు 19,023 మంది, ఇతరులు 2 మంది ఉన్నారు. పోలింగ్ అధికారుల నియామకం : – మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 4,960 పోలింగ్ అధికారులను నియమించడం జరిగింది. అందులోూాలు 689 మంది, ూాలు 689 మంది, ూా1 నుంచి ూా4 వరకు 689 మంది చొప్పున 2,756 మంది, రిజర్వ్ 826 మందిని నియమించడం జరిగింది. అలాగే అనంతపురం కార్పొరేషన్, 5 మున్సిపాలిటీలలో 111 సున్నితమైన / అతి సున్నితమైన ప్రదేశాలకు రిజర్వ్ తో కలుపుకుని మొత్తం 133 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. – పోలీస్ సిబ్బంది నియామకం : దాదాపు 2,500 మంది.. కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేయబడడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా మెటీరియల్ పంపిణీ : – అనంతపురం నగరపాలక సంస్థ, జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించి నగరంలో, ఆయా మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా మెటీరియల్ పంపిణీ చేపట్టారు. అనంతపురం నగరపాలక సంస్థకు సంబంధించి నగరంలో ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో, గుంతకల్లు మున్సిపాలిటీకి సంబంధించి గుంతకల్లు పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ లో, తాడిపత్రి మున్సిపాలిటీకి సంబంధించి తాడిపత్రి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో, రాయదుర్గం మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని కనేకల్ రోడ్ లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో, గుత్తి మున్సిపాలిటీకి సంబంధించి గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్ లో ఉన్న జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో, కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి సంబంధించి కళ్యాణ్ దుర్గం పట్టణంలోని అనంతపురం రోడ్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి పోలింగ్ మెటీరియల్ ఎన్నికల అధికారులకు పంపించడం జరిగింది. – మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసి వేయడం జరిగింది. అక్టోబర్ 30 సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 1వ తేదీ సాయంత్రం 5:00 వరకు, రీ పోలింగ్ జరిగితే నవంబర్ 2వ తేదీన, నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా మద్యం దుకాణాలు మూసివేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

రాప్తాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థినిపై ఉన్మాది దాడి ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

రాప్తాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థినిపై ఉన్మాది దాడి ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి అనంతపురము జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు స్పెషలిస్ట్ డాక్టర్లతో మెరుగైన వైద్యం అందిస్తుండగా, శనివారం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని, వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరామర్శించారు. ఉన్మాది దాడి ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. మరింత మెరుగైన వైద్యం అందించేందుకు తరలించాల్సిన మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు అమ్మాయి ఆరోగ్యంపై ఆరా తీస్తూ పర్యవేక్షణ చేస్తున్నారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. దాడి చేసిన నిందితుడిని ఖచ్చితంగా పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ం– ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి, అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మొదలుకొని వృద్ధులైన ఆడవారికి రక్షణ ఏది-సుబ్బయ్య. పొన్నూరు,

అక్టోబర్ 31 (కదిలించే వార్త)



రాయలసీమలోని రాప్తాడు స్కూల్లో వదవ తరగతి విద్యార్థినిపై జరిగిన దాడి సంఘటనపై మానవ సమాజం సిగ్గుతో తలవంచుకోవాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే నవంబర్ 1 (ఈరోజు) జరుగుచున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు తమ ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి.గేరా సుబ్బయ్య, వైనీపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి కోరారు

జాతీయ విద్యా విధానం తో దేశ సత్వర అభివృద్ధి





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ ఎం) జాతీయ సహ సంఘటన కార్యదర్శి శ్రీ గుంత లక్ష్మణ్ జి ఈ రోజు నెల్లూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకముగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన విశ్వవిద్యాలయ అధ్యాపకుల సమావేశంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ప్రసంగిస్తూ జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి ఆరు సంవత్సరాలు అయినదని, దాదాపు దేశంలోని అన్ని రాష్ట్రాలలో కేజీ నుండి పీజీ వరకు జాతీయ విద్యా విధానాన్ని అమలు పరుస్తూ ఉన్నారని తెలియజేశారు. గత నలభై సంవత్సరాలుగా భారత దేశ విద్యా విధానంలో ఎటువంటి మార్పులు చేర్పులు లేవని ప్రపంచంలో విద్యారంగంలో మరియు శాస్త్ర సాంకేతిక రంగాలలో మార్పులకు అనుగుణంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. శ్రీ గుంత లక్ష్మణ్ జి మాట్లాడుతూ రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల పరిధిలో 3 కోట్లు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయని కానీ 26 కోట్ల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించవలసి ఉందని కావున ప్రభుత్వ రంగంలోనే కాకుండా ఐటి, ఫార్మా ,అగ్రికల్చర్ ,ఇన్ఫ్రా, డైరీ, పారిశ్రామిక మొదలైన రంగాలలో ప్రతి విద్యార్థి స్వయం ఉపాధి పొందే విధంగా జాతీయ విద్యా విధానంలో దాదాపు 45 స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రవేశపెట్టారని ప్రతి విద్యార్థి తన అభిరుచి కి అనుగుణంగా ఈ 45 స్కిల్ డెవలప్మెంట్ కోర్సులలో ఏ కోర్సులో అయినా తర్ఫీదు పొంది విద్య పూర్తి అయిన తర్వాత స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని తెలియజేశారు. చైనా, జపాన్ ,జర్మనీ వంటి దేశాలు ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని కానీ ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య దాకా వారి విద్యాభ్యాసం అంతా కూడా మాతృభాషలోనే జరుగుతుందని కావున భారతదేశంలో కూడా విద్యార్థి యొక్క అభిరుచికి అనుగుణంగా మాతృభాషలోనే విద్యను బోధించే అవకాశాన్ని జాతీయ విద్యా విధానం కల్పిస్తుందని తెలియజేశారు. భారతీయ విద్యార్థులు జ్ఞానాన్ని అనుసరించే వారు కాకుండా జ్ఞానాన్ని తయారు చేసే వారు గా ఎదగాలని అదేవిధంగా ఉపాధి పొందేవారుగా కాకుండా ఉపాధి కల్పించేవారుగా ఎదగాలని దీనికి జాతీయ విద్యా విధానంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా జాతీయ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి అంటే దేశంలో ఉన్నటువంటి విద్యాసంస్థలు అన్నింటిలో కూడా అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలు అన్నింటిని కూడా పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని మరియు తరగతి గదులను ఆధునికరించాలని, విద్యాసంస్థలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రయోగశాలలు నేటి పరిస్థితులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానము లోని పాఠ్యాంశాలలో విద్యార్థిని విద్యార్థులలో జాతీయ భావం, దేశభక్తి ,సామాజిక స్పృహ, పర్యావరణం పై అవగాహన, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మొదలైన అంశాలపై అవగాహన కల్పించే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గుంతా లక్ష్మణ్ జీ ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీనివాసరావు మరియు ఇతర అధ్యాపకులు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి.రామిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ చెంచు రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరారెడ్డి, ప్రొఫెసర్ విజయ, ప్రొఫెసర్ త్రివేణి, ప్రొఫెసర్ హనుమారెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్లు రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురండి





-అనంతలో ముగిసిన ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 18 కార్యక్రమం
-జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా హాజరు క్రికెట్ చరిత్రలో రికార్డు
-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్.డీ.టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహము గుర్తింపు లేకపోవడం వల్ల వారి ప్రతిభ వెలుగులోకి రావట్లేదు అనిఅనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నయువ క్రికెటర్లు రాబోవు రోజుల్లో క్రికెట్ లో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి ఎదిగి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆర్డిటి సంస్థ ఇస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్క యువ క్రికెటర్ ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం జరుగుతున్నదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండవ దశలో అండర్ 18 విభాగంలో 200 మందికి పైగా క్రికెటర్లు పాల్గొన్నారు వారి ప్రతిభని సెలెక్టర్లు గమనించారని అంతకుముందు నిర్వహించిన మొదటి విడతలో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి మంచో ఫెరర్ లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచో ఫెరర్ గారు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 18 కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు ఇంతియాజ్ యోగానంద , విజయ్ రాజు, రాజేశ్వరి, హరినాథ్ రెడ్డి, రఫీ రాజశేఖర్ ఈనాయతుల్లా ఆర్డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె.ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి యువ క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతాము అని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియం ను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూా, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెరర్ లక్ష్యమని ఆయన తెలిపారు. సమావేశ అనంతరం మచ్చా రామ్ లింగారెడ్డి అండర్ 18 అనంతపురం జిల్లా యువ క్రికెటర్లను పరిచయం చేసుకొని లాంఛనంగా ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్లు అనంతపురం ఆర్ డి టి కోచ్ హరినాథ్ రెడ్డిఇనెతుల్లా రఫీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 100మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

బాలాజీ ఫార్మసీ కళాశాల లో కృత్రిమ మేధస్సు అంశం మీద జాతీయ సదస్సు





అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 31 :

స్థానిక రుద్రంపేట బైపాస్ నందు గల బాలాజీ ఫార్మసీ కళాశాలలో "ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు: రోగి భద్రత మరియు రోగ నియంత్రణ కోసం కృత్రిమ మేధస్సు సమన్వయం" అనే అంశం మీద జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇ్బ అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణ గారు ముఖ్య అతిథి గా హాజరై నేటి సమాజం లో కృత్రిమ మేధస్సు అన్ని రంగాల్లో విస్తరిస్తోందనీ, ఔషధ రంగం లో సమాజానికి ఉపయోగపడే విధంగా ఫార్మసిస్టులు కూడా ఈ కృత్రిమ మేధస్సు ను వినియోగించి నూతన ఆవిష్కరణలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు మీ రామయ్య యూనివర్సిటీ, ఫార్మసీ విభాగం లో ఆచార్యులు గా విధులు నిర్వర్తిస్తున్న డా.సరస్వతి గారు వ్యాధులను గుర్తించి నివారించడం లో వైద్యులకు మరియు ఫార్మసిస్టులకు కృత్రిమ మేధస్సు ఎలా ఉపయోగపడుతుంది అనే అంశం మీద ఉవన్యాసం ఇచ్చారు. ఇదే కార్యక్రమంలో మరొక అతిథి గా విచేసిన హైదరాబాద్ లోని జజవీదీ బయో సైన్సెస్ వ్యవస్థాపకులు డా.దినేష్ గారు క్యాన్సర్ ను గుర్తించడం మరియు నివారించడం లో కృత్రిమ మేధస్సు ఉపయోగం గురించి ఉపన్యసించారు. తదనంతరం విద్యార్థులు వీరి తో ముఖాముఖి లో పాల్గొని తమ సందేహాలని నివృత్తి చేసుకున్నారు.ంకళాశాల ఛైర్మన్ డా. వల్లె వెంకట కృష్ణ కిశోర్ గారు మాట్లాడుతూ నేటి సమాజం లో కృత్రిమ మేధస్సు ను వినియోగించి సమాజానికి ఉపయోగపడే వరిశోధనలు చేసి సమాజానికి అండగా తమ విద్యార్థులను తీర్చి దిద్దటమే లక్ష్యం గా పని చేయాలని అధ్యాపకులు మరియు విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు నేడు ప్రపంచాన్ని శాసించే దిశ గా అభివృద్ధి చెందుతోందని, ఈ రంగం లో ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రాజవర్ధన్, కోఆర్డినేటర్ డా. గీతవాణి మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమానికి జీబీఖ, ూాఖ, కర్నూలు, ఎమ్మిగనూరు లోని ఫార్మసీ కళాశాలల నుండి సుమారు 140 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారికి ఔషధ రంగం లో కృత్రిమ మేధస్సు అంశం మీద ఓరల్ ప్రెజెంటేషన్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ నిర్వహించారనీ ఆర్గనైజర్ డా. రాజవర్ధన్ తెలిపారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710